## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:331 | శుక్రవారం జూలై 04 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందంజ



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఒక ఫ్యూచర్ సిటీని అందిస్తోందని మహేశ్వరంలో ప్రకటించారు.
- అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు పోటీ పడుతున్నాయని, అయితే హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదని, ప్రపంచ నగరాలతోనే పోటీ పడుతుందని ఆయన స్పష్టం చేశారు.
- రానున్న వందేళ్లను దృష్టిలో ఉంచుకొని విజన్-2047 ప్రణాళికను రూపొందించామని, నగర అభివృద్ధి కోసం దేశ, విదేశీ కన్సల్టెంట్‌లు పనిచేస్తున్నారని తెలిపారు.

మహేశ్వరం: కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఫ్యూచర్ సిటీని అందిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాం"అని సీఎం తెలిపారు.

తయారీ రంగంలో ఎక్కువగా అభివృద్ధి: మంత్రి శ్రీధర్‌బాబు
అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

## యశోద ఆస్పత్రిలో చేరిన మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్: భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్వల్ప అనారోగ్యంతో సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. కేసీఆర్ వెంట సతీమణి శోభ, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్ కుమార్ వెళ్లారు. గతంలోనూ కేసీఆర్ యశోద ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకున్నారు.



## కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా



మిగతాది 2లో

## కుట్ర రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్.. తాడేపల్లి ప్యాలెస్



**దుష్టశక్తులు అడ్డుపడినా అభివృద్ధి: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఎన్ని దుష్టశక్తులు అడ్డుపడినా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు.**

**సంక్షేమ పథకాల వివరణ: బాపట్ల జిల్లా సజ్జావారిపాలెంలో జరిగిన 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రవేశపెట్టిన పథకాలు, చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు.**

రేపల్లె: ఎన్ని దుష్టశక్తులు ఎదురొచ్చినా కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ఏపీ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా సజ్జావారిపాలెంలో నిర్వహించిన సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన మంచి పనులు, ప్రవేశ పెట్టిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. యువత, మహిళలు, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని చెప్పారు. తాడేపల్లి ప్యాలెస్ కుట్ర రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. యువతలో ఉగ్రవాదాన్ని ప్రేరేపించేలా జగన్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సింగయ్య మరణంపై వైకాపా నేతలు నాటకాలాడుతున్నారని, మనిషి ప్రాణానికి విలువ ఇవ్వకుండా కుట్ర రాజకీయాలు చేయడం బాధాకరమన్నారు.

# వృధా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం

- తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు
- దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా
- 200 టిఎంసిల వృధా జలాలో బనకచర్లకు ప్లాన్
- వృధా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు
- జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు
- సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత
- మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం
- కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు



తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృథ్థాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు.



మిగతాది 2లో

# సంపాదకీయం

## ఆత్మహత్యల్లో హంతకులెవరు

ఆత్మహత్యలు చర్చనీయాంశంగా మారాయి అంటే, మన సమాజంలో ఆత్మహత్యల రేటు పెరిగిందని అర్థం. హతుడే హంతకుడైనప్పుడు దాన్ని ఆత్మహత్య అంటారు. హంతకుడు మరొకడైనప్పుడు దాన్ని హత్య అంటారు. మన కుటుంబ, దాంపత్య వ్యవస్థల్లో చెలరేగుతున్న సంక్షోభాలకు ఇవి సంకేతాలు. సమాజంలో ఏదైనా సరే, పాతదిపోయి కొత్తది రాకతప్పదు. అయితే, మనం మరచిపోకూడని అంశం ఏమంటే పాత దానితోపాటు పాత నిబంధనలు పోయినట్టే... కొత్త దానితోపాటు కొత్త నిబంధనలు వస్తాయి. వాటిని పాటించక తప్పదు. వివాహిత స్త్రీతో వివాహేతర సంబంధాన్ని కొనసాగించే పురుషుల్ని గతంలో నేరస్తులుగా భావించి శిక్షించేవారు. ఇప్పుడు వాటిని న్యాయస్థానాలు శిక్షార్హమైన నేరంగా పరిగణించడం లేదుబీ కేవలం సామాజిక తప్పిదంగా మాత్రమే భావిస్తున్నాయి. వివాహేతర సంబంధంలోకి ప్రవేశించిన-వివాహిత స్త్రీకి ఆమె భర్త, వివాహిత పురుషుడికి అతని భార్య విడాకులు ఇవ్వవచ్చు. అయితే విడాకులు ఇవ్వడం కూడా అంత సులువుకాదు. దానికి అనేక ఆర్థిక పరిమితులుంటాయి.

ఆత్మహత్యల్లో ఒక అమూర్త(కనిపించని) హంతకురాలు ఉంటుందిబీ అది సమాజం. కటువుగా అనిపించవచ్చుగానీ, అదే నిజం. సామాజిక అనుబంధాలు, నియమాల కారణంగానే ఆత్మహత్యలు జరుగుతాయని 19వ శతాబ్దపు సమాజ శాస్త్రవేత్త డేవిడ్ ఎమిల్ డ్యూర్కైమ్ తెలిపాడు. ఆయన 1897లో 'లా సూసైడ్' పేరిట ఆత్మహత్యలపై ఒక విస్తార సిద్ధాంత గ్రంథాన్ని రాశాడు. ఆ సిద్ధాంతాన్నే సమాజ విశ్లేషకులు, పరిశోధకులు ఇప్పటికీ ప్రామాణికంగా భావిస్తుంటారు.

డ్యూర్కైమ్ సిద్ధాంతం ప్రకారం ఆత్మహత్యలు నాలుగు రకాలు. మనుషులతో అనుబంధాలు ఎక్కువైనవారు వారికోసం చనిపోవడానికి సిద్ధమవుతారు. ప్రజల్ని విపరీతంగా ప్రేమించే విప్లవకారులు ప్రజలకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడడాన్ని మనం ఇప్పటికీ చూడవచ్చు. ఇది బలిదానాల ఆత్మహత్య . మనుషులను అతిగా ద్వేషించేవారు కూడా అనుబంధాలు పూర్తిగా లోపించి, ఒంటరివారైపోయి ఆత్మహత్యలు చేసుకుంటారు. ఇది అహంభావ ఆత్మహత్య . అధిక నియంత్రణ, నిర్బంధాలను తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడతారు. ఇది బలవన్మరణం . నియమ నిబంధనల్ని బంధనాలుగా భావించేవారు కూడా ఆత్మహత్యలు చేసుకుంటారు. ఇది నిబంధనోల్లంఘన ఆత్మహత్య నిబంధనల్ని ఉల్లంఘిస్తున్నప్పుడు మనకు అభ్యుదయకరంగా, విప్లవకరంగా అనిపిస్తుంటుంది. ఉల్లంఘించలేకపోతే.. ఓ సాలెగూడు బంధించేస్తున్నట్టు అనిపిస్తుంటుంది. పాత నిబంధనల్ని ఉల్లంఘించినప్పటికీ కొత్త నిబంధనల్ని రూపొందించుకుని పాటించేవారు బహు అరుదుగా ఉంటారు. వాళ్లు మార్గదర్శకులు అవుతారు.

ఆత్మహత్యల రేటు కొన్ని దేశాల్లో ఎక్కువగానూ, కొన్ని దేశాల్లో తక్కువగానూ ఉంటుంది. దానికి కారణం ఆయా సమాజాల్లోని సంఘీభావ స్థాయిల్లో వ్యక్తమయ్యే హెచ్చుతగ్గులే. మనం కల్లోల దేశాలుగా భావించే ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్‌లలో ఆత్మహత్యల రేటు చాలా తక్కువ. అభివృద్ధి చెందుతున్న, చెందిన దేశాల్లో ఆత్మహత్యల రేటు చాలా ఎక్కువ. సంఖ్యాపరంగా చూస్తే అత్యధిక ఆత్మహత్యలు మనదేశంలోనే జరుగుతున్నాయి. చారిత్రక దశలను బట్టి ఆత్మహత్యల రేటు మారుతూ ఉంటుంది. ఉద్యమాలు, విప్లవ పోరాటాలు, పొరుగుదేశాలతో యుద్ధాలు కొనసాగుతున్న కాలంలో మనుషుల మధ్య అనుబంధాలు, సంఘీభావం చాలా ఉన్నతస్థాయిల్లో ఉంటాయి. ఆ ఉద్యమాలు, యుద్ధాలు, పోరాటాలు ముగిశాక ఫలాల కోసం పోటీ పెరిగి సంఘీభావం అంతరించిపోతుంది. సామాజిక నైతికతను, న్యాయ నియమాలనూ ఉల్లంఘించే ఒక అరాచక సంస్కృతి విజృంభిస్తుంది. అలాంటి దశల్లోనే ఆత్మహత్యల రేటు పెరుగుతుంది. ప్రేమైక సంఘీభావ సమాజాల్లో ఆత్మహత్యల రేటు తక్కువగా ఉంటుందని, విద్వేష సమాజాల్లో ఆత్మహత్యల రేటు ఎక్కువగా ఉంటుందని పదేళ్లక్రితం సోషల్ మీడియాలో నేనొక పోస్టు పెట్టాను. ఉత్తరాంధ్రకు చెందిన ఓ మహిళా లెక్చరర్ నా వాదనను గట్టిగా వ్యతిరేకించారు. ఆందోళన, ఒత్తిడి, కుంగుబాటు తదితర మానసిక దౌర్బల్యాల కారణంగానే ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటారని ఆమె వాదించారు. కొన్ని రోజుల పాటు మా మధ్య వాదన కొనసాగింది. నేను సమాజశాస్త్ర విద్యార్థిని, ఆమె మనస్తత్వశాస్త్ర ఉపన్యాసకురాలు. మా మధ్య ఎక్కడా రాజీ కుదరలేదు. విషాదకర విషయం ఏమిటంటే... సదరు అధ్యాపకురాలు ఓ మూడు నాలుగేళ్ల తర్వాత ఆత్మహత్య చేసుకున్నారు. ఆమెకు పెళ్లయిందిబీ భర్త ఉన్నాడు. విడాకులు తీసుకోకుండా మరో వ్యక్తితో సహజీవనం ఆరంభించారట. అతనూ వివాహితుడు, భార్యా, పిల్లలు ఉన్నారు. అతను కూడా విడాకులు తీసుకోలేదు. కనీసం భార్య నుంచి నిరభ్యంతర పత్రం కూడా తీసుకోలేదు.

విడాకులు తీసుకోని వివాహిత స్త్రీ పురుషులు సహజీవనాన్ని కొనసాగించడం సామాజిక తప్పిదం. వాళ్ల శాసనోల్లంఘనం అక్కడితో ఆగలేదు. ప్రభుత్వ పత్రాలు వేటిల్లోనూ తాము సహజీవనం చేస్తున్నట్టు నమోదు చేసుకోలేదు. పెన్షన్ పత్రాల్లో నామినీగా చేర్చుకోలేదు. సదరు సహజీవన పురుషుని సమీప బంధువు పేరిట ఉన్న స్థలంలో ఈమె ఒక ఇల్లు కట్టారు. ఇంటి డాక్యుమెంట్స్‌ను తన పేరిట మార్పించుకోలేదు. భావోద్వేగాల ప్రేమ ఉన్నప్పుడు ఇవన్నీ అక్కరలేదు అనుకుని ఉండవచ్చు. కొన్నాళ్లకు ఆ సహజీవన పురుషుడు చనిపోయాడు. శవాన్ని అతని భార్యా పిల్లలు తీసుకునిపోయారు. శవాన్ని స్వాధీనం చేసుకోవడం అంటే.. ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్టే (మళ్ళీ మార్క్స్ గుర్తుకు వస్తున్నాడు). మరికొన్నాళ్లకు ఆ స్థల యజమాని వచ్చి ఇంటిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ లేడీ లెక్చరర్ అన్నింటినీ కోల్పోయారు. విషాదం ఏమంటే ఆమె క్లెయిమ్ చేసుకోవడానికి కూడా ఏ ఒక్కటీ మిగలలేదు. నిబంధనోల్లంఘనల ఫలితం ఆమె ఆత్మహత్య.

సామాజిక అంశాలను మాత్రమే పట్టించుకుని వ్యక్తిత్వ, మనస్తత్వ అంశాలను నిర్లక్ష్యం చేశాడని డ్యూర్కైమ్ మీద ఒక విమర్శ ఉంది. తరచి చూస్తే.. ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు, నైతికత మొదలైన వ్యక్తిత్వ, మనస్తత్వ అంశాలు కూడా ఆధునిక సమాజ ఉత్పత్తులే. భర్త వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడని తెలిసిన ఏ భార్య అయినా ముందుగా భావోద్వేగంతో తీవ్ర అభ్యంతరం చెప్తుంది. ఆ వెనుక ఆమెకు తన భయానికి అసలు కారణం తెలుస్తుంది. తనదీ, తన పిల్లలది అనుకుంటున్న ఆస్తికి మరొకరు వాటాదారులుగా వస్తుంటే తాము నిరాశ్రయులమైపోతామనేది ఏ భార్యకయినా సమంజసమైన ఆందోళనే. భావోద్వేగాలకు మాత్రమే పరిమితమయ్యేవారు అక్కడే ఆగిపోతారు. కొంచెం లౌక్యం తెలిసినవారు దానికో ఆర్థిక పరిష్కారాన్ని వెతుకుతారు.

వివాహేతర సంబంధాల్లో పురుషులకు ఉన్నంత అనుకూలత స్త్రీలకు లేదు. అయితే, స్త్రీలు కొంచెం తెలివిని ఉపయోగించి పరిస్థితిని తమకు అనుకూలంగా కాకపోయినా, ఇబ్బంది లేకుండా చేసుకోవచ్చు. 'కొత్తగా వచ్చే ఆమెకు భర్త ఆస్తిలో వాటా ఇవ్వరాదు, కొత్తామెతో పిల్లల్ని కనరాదు' వంటి కొన్ని షరతులు పెట్టి రెండు కుటుంబాలు అన్యోన్యంగానే కొనసాగిన సెలబ్రిటీల ఉదాహరణలు మన ముందు కొన్ని ఉన్నాయి. ఒక వివాహిత పురుషునితో సహజీవనం చేయాలనుకున్న స్త్రీ ముందుగా మొదటి భార్య నుంచి అతను విడాకులో, కనీసం నిరభ్యంతర పత్రమో పొందేలా జాగ్రత్తపడాలి. ఈ సంప్రదాయం కూడా ఇప్పుడు మన సమాజంలో ఉంది. విడాకులో, నిరభ్యంతర పత్రమో పొందడం వేరుబీ పొందుతామనే నమ్మకంతో ముందుగానే సహజీవనం మొదలు పెట్టేయడం వేరు. ఇలాంటి తప్పులు ఒక్కోసారి మరణానికి కూడా దారితీయవచ్చు.

ఆర్థిక నియమాల ఆధారంగా ఇప్పుడు సమాజంలో సంక్లిష్ట కుటుంబాలు, మిశ్రమ కుటుంబాలు, సవతి కుటుంబాల పేరిట కొత్త దాంపత్య బంధాలు ఏర్పడుతున్నాయి. ఈ ధోరణి పెరుగుతోంది కూడా.

## 'ఇంధనం నిషేధం'పై ఢిల్లీ వెనకడుగు..

### పాత వాహనదారులకు ఊరట



ఇంటర్నెట్ డెస్క్: కాలం చెల్లిన వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిషేధించాలని తీసుకున్న నిర్ణయంపై ఢిల్లీ సర్కార్ వెనకడుగు వేసింది. పాత వాహనాలను గుర్తించి వాటికి ఇంధనం నిలిపివేసే వ్యవస్థ ప్రస్తుత పరిస్థితుల్లో ఆచరణలో సాధ్యం కాదని పేర్కొంది. ఇందుకు అనేక సాంకేతిక సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రారంభించిన కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజిమెంట్‌కు లేఖ రాసింది. దీంతో దేశ రాజధానిలోని పాత వాహనదారులకు భారీ ఊరట కలిగినట్లయ్యింది.

"కాలం చెల్లిన వాహనాలకు ఇంధనం నిలిపివేసే ఆదేశాల అమలును తక్షణమే నిలిపివేయాలని కమిషన్‌ను కోరుతున్నాం. ఎన్‌సీఆర్ వ్యాప్తంగా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ వ్యవస్థ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేవరకు దీన్ని నిలిపివేయాలి. వాయు నాణ్యతను మెరగుపరిచేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుంది" అని సీఏక్యూఎంకు రాసిన లేఖలో ఢిల్లీ పర్యావరణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో 'ఇంధనం నిలిపివేత' ఆచరణలో సాధ్యం కాదన్నారు.

దేశ రాజధానిలో కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. కాలం చెల్లిన వాహనాలకు బంకుల్లో ఇంధనం పోయకుడదని నిర్ణయించింది. 10 ఏళ్లు పైబడిన డీజిల్, 15 ఏళ్లు పైబడిన పెట్రోల్ వాహనాలకు బంకుల్లో ఇంధనం నిలిపివేయాలన్న ఈ నిర్ణయం జులై 1 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో పునరాలోచనలో పడిన ఢిల్లీ సర్కార్.. కొత్త విధానాన్ని తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## రాయచోటిలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుపై ముమ్మర దర్యాప్తు: డీఐజీ కోయ ప్రవీణ్



రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదుల స్థావరాల ఏర్పాటుపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని తమిళనాడు ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. ఈ కేసుకు సంబంధించిన పలు వివరాలను పోలీసు అధికారులతో కలిసి డీఐజీ వెల్లడించారు. నిందితులిద్దరూ 'అల్ ఉమ్మా' ఉగ్రవాదులని తెలిపారు. దేశంలోని మూడు ప్రధాన నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నారు.

"రాయచోటిలో నిందితులకు సహకరిస్తున్న వారిపై విచారణ చేస్తున్నాం. దాదాపు 50 ఐఈడీలు తయారు చేసే సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాం. ఐసిస్, అల్ ఉమ్మా ఒకే రకమైన భావజాలం కలిగి ఉంటాయి. 'అల్ ఉమ్మా' దక్షిణ భారత్‌లో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ. తమిళనాడు పోలీసుల వివరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాం. రాయచోటిలో నియామకాలు, శిక్షణ ఇచ్చినట్లు విచారణలో నిర్ధరణ కాలేదు. పేలుడు సామగ్రి ఎలా వచ్చిందనేదానిపై విచారణ చేపడుతున్నాం. ఈ కేసుపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. 20 ఏళ్లయినా చట్టం నుంచి తప్పించుకోరనడానికి ఇది నిదర్శనం. పేలుడు పదార్థాల గురించి ఉగ్రవాదుల కుటుంబసభ్యులకు తెలుసా? లేదా? అనేది అనుమానాస్పదంగా ఉంది. వారికి తెలిసే చేశారా? లేదా? అనేది విచారణలో తేలుతుంది. ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్. రాయచోటిలో స్థిరపడిన తర్వాత 2013లో బెంగళూరులోని మల్లేశ్వరంలో జరిగిన పేలుళ్లలో వీరి ప్రమేయం ఉంది" అని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌లు.. దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్‌లు దొరికాయని వివరించారు.

ఇటీవల రాయచోటిలో ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీని ఐబీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన స్థానిక పోలీసులు.. నిందితుల కుటుంబసభ్యులపై కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

## కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై సీఎం

# రేవంత్ ఆరా

హైదరాబాద్: భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. సోమాజీగూడ యశోద ఆస్పత్రి వైద్యులు, అధికారులతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు అత్యుత్తమ చికిత్స అందించాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని.. సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

గురువారం సాయంత్రం స్వల్ప అనారోగ్యంతో కేసీఆర్ ఆస్పత్రిలో చేరారు. యశోద వైద్యులు ఆయనకు పలు పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్ వెంట సతీమణి శోభ, కేటీఆర్, హరీశ్‌రావు ఆస్పత్రికి వెళ్లారు.

## వృథా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన
వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానేప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నా మని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాం. అయితే, వాణిజ్య పంటల్లో ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వం ఒక్క బిడ్డకే అమ్మఒడి ఇచ్చింది. ఎంత మంది పిల్లలు ఉన్నా మేము తల్లికి వందనం ఇస్తున్నాం' అని సీఎం తెలిపారు. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం తమది అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయంలో లాభాలు పెరుగుతాయి. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా మేం చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు కూడా వెళ్లాం. ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఈనెల 6న ఐటీ బోనాలు..

### పాల్గొననున్న 21 కంపెనీల ఉద్యోగులు



హైదరాబాద్: తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీటా) బోనాలు – 2025 పోస్టర్‌ను ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. టీహబ్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాలకు ఆధునికతను మేళవిస్తూ ఈనెల 6న ఐటీ బోనాల జాతరను నిర్వహించనున్నారు. శిల్పకళా వేదిక నుంచి చిన్న పెద్దమ్మ ఆలయానికి భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేపడతారు. ఈ వేడుకలో 21 ఐటీ కంపెనీలకు చెందిన 1,500 మందికి పైగా ఉద్యోగులు పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ భాగస్వామ్యంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీటా గ్లోబల్ అధ్యక్షుడు సుందీప్ కుమార్ మక్తాలా, బోనాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పీఎఫ్ ఖాతాల్లోకి వడ్డీ జమ..

### ఇలా చెక్ చేసుకోండి..!

ఉద్యోగ భవిష్య నిధి సంస్థ చందాదారుల ఖాతాల్లో వడ్డీ జమ అవుతోంది. పీఎఫ్ ఖాతాల్లో నిల్వలపై 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 8.25 శాతం చొప్పున వడ్డీని ఖాతాల్లో వేస్తోంది. ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ కొన్ని రోజుల క్రితం ప్రతిపాదించిన వడ్డీ రేటును ఇటీవల కేంద్రం నోటిఫై చేసింది. ఈ నేపథ్యంలో వడ్డీ ఎప్పుడు జమ అవుతుందా? అని చందాదారులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కొందరికి వడ్డీ జమ అయినట్లు పాస్‌బుక్‌లో అప్‌డేట్ కాగా.. కొందరికి మాత్రం వడ్డీ జమ కావాల్సి ఉంది. మీ




ఖాతాలో వడ్డీ జమ అయ్యిందో లేదో ఈ దిగువ పద్ధతుల ద్వారా తెలుసుకోండి..

### బ్యాలెన్స్ చెక్ ఇలా..

పీఎఫ్ వడ్డీ మీ అకౌంట్‌లో జమ అయ్యిందో లేదో చెక్ చేసుకోవడంతో పాటు ఖాతాలో నిల్వల వివరాల కోసం ఉమాంగ్ యాప్‌ను సందర్శించొచ్చు. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో లాగిన్ అయ్యాక యాప్‌లో ఈపీఎఫ్ఓ సర్వీసెస్ విభాగంలోకి వెళితే యూఏఎన్, ఓటీపీ ఎంటర్ చేయాలి. ఆపై బ్యాలెన్స్, పాస్‌బుక్ వంటి వివరాలు కనిపిస్తాయి. ఈపీఎఫ్ఓ పోర్టల్ www.epfindia.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి యూఏఎన్, పాస్‌వర్డ్ ఎంటర్ చేయాలి. తర్వాత మెంబర్ పాస్‌బుక్‌ను ఎంపిక చేసుకుని వివరాలు పొందొచ్చు. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి 99660 44425 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా కూడా పీఎఫ్ బ్యాలెన్స్ వివరాలు తెలుసుకోవచ్చు. ఈ నంబర్‌కు కాల్ చేయగానే ఆటోమేటిక్‌గా కాల్ డిస్‌కనెక్ట్ అవుతుంది. కాసేపటి తర్వాత పీఎఫ్ బ్యాలెన్స్ ఎస్సెమ్మెస్ రూపంలో వస్తుంది. ఎస్సెమ్మెస్ రూపంలో ఈ వివరాలు పొందాలంటే యూఏఎన్‌తో లింక్ అయిన మొబైల్ నుంచి 77382 99899 నంబర్‌కు EPFOHO UAN అని మెసేజ్ చేయడం ద్వారా కూడా పీఎఫ్ బ్యాలెన్స్ పొందొచ్చు.

# విద్యార్థుల మధ్య కులాల అంతరాన్ని పెంచే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల విధానం కాకుండా-ఒకే

- **తరగతిలో అన్ని సామాజిక వర్గాల పిల్లలకు బోధించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ విధానం కావాలి-**
- **రాచకొండ ఉపేందర్ టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి**

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 4**

మహబూబబాద్ జిల్లా గత ప్రభుత్వం కులానికో గురుకులం పెట్టి సమాజంలో విద్యార్థుల మధ్య కులాల అంతరాన్ని పెంచింది.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ప్రస్తుత ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తూ"కొత్త సీసాలో పాత సారాయి" అన్న చందంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని పేరు మాత్రమే మార్చి అందులో కులాలవారీగా విద్యార్థులను విభజించి బోధన కొనసాగించాలని భావిస్తున్నది. అలాకాకుండా ఒకే తరగతిలో అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు బోధించే ఇంటిగ్రేటెడ్ స్కూల్




విధానం కావాలని టి పి టి ఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంకర బోడ్ పాఠశాల, నందమూరి నగర్, ఇందిరాకాలనీ, ముదుపుగల్, అయోధ్య, అమనగల్, సింగారం వి.ఎస్ లక్ష్మీపురం, జంగిలిగొండ పర్వతగిరి, శనిగపురం పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంకరబోడు మహబూబాబాద్ పాఠశాలలో ఆయన మాట్లాడుతూ" కాంగ్రెస్ పార్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇంతవరకు పి ఆర్ సి ప్రకటించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికే పి ఆర్ సి గడువు ముగిసి 1 జూలై 2025 నాటికి రెండు సంవత్సరాలు అయినదనీ,తక్షణమే పి ఆర్ సి కమిటీ నుండి నివేదిక తెప్పించుకొని 51% ఫిట్మెంట్ ప్రకటించాలని అన్నారు. అంతేకాకుండా అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లించడానికి ప్రతినెలా 700 కోట్లు విడుదల చేస్తామని చెప్పిన ప్రజా ప్రభుత్వం ఇప్పటికి 180 కోట్లు మాత్రమే విడుదల చేసి ఇచ్చిన మాట తప్పినదనీ, తక్షణమే మిగతా 520 కోట్లు విడుదల చేసి అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని"డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల అధ్యక్షులు ఘనపురం బిక్షపతి ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి,జెడ్పిహెచ్ఎస్ కంకరబోడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలోతు కోట్యానాయక్ మరియు పాఠశాల ఉపాధ్యాయబృందంతో పాటు టిపిటిఎఫ్ కార్యకర్తలు వివిండి రఫీక్, ఎన్ .దుర్గయ్య, బి.రంజిత్ కుమార్, కడారి మల్లికార్జున్, జి.అరుణ, బి.రవి, బి.మోహన్, జి.శృతి, పి .సుచరిత,సోఫియా తస్వీర్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి పై దాడిని ఖండించండి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 4**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బిగ్ న్యూస్ చానల్ విలేకరి పిల్లలమర్రి నర్సింహారావు పై బుధవారం గుర్తు తెలియని కొందరు దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు,ఈ దాడిని సిపిఐ ( ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ,భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టు యు )అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏఐకేఎంఎస్ )జిల్లా కమిటీలు ఖండించాయి. ఈ సంద్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పోమ్మయ్య, ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు ఎస్.కె . మదార్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి




బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రపంచానికి తెలియ జేస్తున్న విలేకరి పిల్లలమర్రి నర్సింహారావు పై కొందరు దుండగులు దారికాచి దాడి చేయడం హేయమైన చర్య అని వారు అన్నారు. మండలంలో కొందరు అడ్డదారిలో చీకటి వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు,అలాంటి వారి ఆగడాలను భావ్య ప్రపంచానికి తెలియ జేయటంతో అది జీర్నించు కొలేని వారు ప్రెస్ మిత్రులపై దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని వారు అన్నారు. పిల్లలమర్రి నర్సింహారావు పై బుధవారం నాడు దాడిచేసి గాయపర్చిన వారిపై చట్టపరంగా తగు చర్యలు కావాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈకార్యక్రమంలో పార్టీ,ప్రజాసంఘాల జిల్లా,మండల నాయకులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి,జాటోత్ బిక్షపతి,సట్ల యాకయ్య, హెచ్ . యాకయ్య, బానోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదలకై పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రెండవ రోజు బంద్ విజయవంతం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 4**

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పీజీ డిగ్రీ ప్రొఫెషనల్ కళాశాలల బంద్ విజయవంతం అయిందనీ పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి మునగాల మహేష్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రైవేట్ డిగ్రీ కళాశాలలను బందు నిర్వహించి అనంతరం వివేకానంద సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దాహనం చేశారు ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి మహేష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్మేంట్ స్కాలర్షిప్ లు సుమారు 7200 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు. విద్యార్థులు పై చదువులు చదవాలంటే కార్పొరేట్ కళాశాలలోని ఫీజులు కట్టాలని యాజమాన్యం ఒత్తిడికి గురి చేయడం వల్ల విద్యార్థులు పైచదువులకు పోలేక మానేసే పరిస్థితి నెలకొంటుంది. విద్యార్థులకు రావలసిన బకాయిలు తక్షణమే విడుదల చేసి వారికి న్యాయం చేయాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తూ నిన్న ఈరోజు రేపు మూడు రోజులపాటు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కళాశాలల బంద్ పిలుపునివ్వడం జరిగిందనీ రెండవ రోజు బంద్ సంపూర్ణంగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై స్పందించి తక్షణమే విద్యార్థులకు రావలసిన సుమారు 7200 కోట్ల బకాయిలను విడుదల చేయాలని లేనియెడల కాంగ్రెస్ నాయకులను, ప్రజా ప్రతినిధులను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా నాయకుడు గుగులోతు విజయ్ టౌన్ నాయకులు ఆసిఫ్ శేఖర్ సురేష్ చంటి సుప్రియ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సభ ప్రాంగణాన్ని పరిశీలించి పలు సూచనలు చేసిన -ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 4**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఈ నెల 06న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గనికి విచ్చేస్తున్న సందర్భంగా గురువారం సభ ఏర్పాట్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి డీఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ..సభకి వచ్చే ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ ఉండేలా హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు, చల్లని



త్రాగునీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. అధికంగా వాహనాలు వస్తాయి కాబట్టి ట్రాఫిక్ ని నియంత్రించాలని పార్కింగ్ స్థలాలకి అప్రోచ్ రోడ్లు శనివారంలోగా పూర్తి చేయాలని అన్నారు.. తదుపరి ఎమ్మెల్యే నివాసం నందు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అధికారులకు పలుసూచనలు చేసారు. ప్రజలకు



మజ్జిగ, చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు.పోలీసు బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ చాల ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు. డి ఈ ఓ బిక్షపతి

**జన సముద్రం న్యూస్ జూలై 4 నల్గొండ జిల్లా**

నల్లగొండ జిల్లాలో ప్రవేట్ పాఠశాలలను తనిఖీ చేస్తామని డి ఈ ఓ బిక్షపతి తెలిపారు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రమే తల్లిదండ్రులు వారి పిల్లలను చేర్పించాలని ఆయన సూచించారు ప్రైవేట్ పాఠశాలల్లో యూనిఫామ్. టై.బెల్టు.నోట్ బుక్స్. అమ్మ వద్దని అధిక ఫీజులు వసూలు చేయవద్దని సూచించారు నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



# దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం

**జన సముద్రం జులై 3 నల్గొండ జిల్లా. డిండి మండలం**



డిండి మండలం రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం రుద్రాయిగూడెం గ్రామంలో భగవంత్ రావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంత్ రావు గ్రామ ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు.భగవంత్ రావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంత్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట పిఏసి ఎస్ ఛైర్మన్లు మాధవరం శ్రీనివాస్ రావు, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు,టీవీ ఏ న్ రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి, మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,చింతపల్లి సుభాష్, రేటినేని ముత్యపు రావు, మాధవరం జనార్దన్ రావు, ఉప్పుగంటి ప్రశాంత్ రావు,గొడుగు వెంకటయ్య,బొడ్డుపల్లి కృష్ణ,ఎర్ర యాదగిరి,నాగవరం వెంకటేశ్వర్,తదితరులు ఉన్నారు.

# కళాశాల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలి.

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 4**



మహబూబాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి నరసింహ స్వామి కి వినుక పత్రం అందజేత మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ ఎస్సీ కళాశాల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి నరసింహస్వామి కి వినతిపత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ బీసీ హాస్టల్ లో అద్దె భవనాల్లో కొనసాగుతుండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు టాయిలెట్లు రూములు లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అన్నారు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ బీసీ కళాశాల హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పవన్ ,రాకేష్ మహబూబాబాద్ పట్టణ నాయకులు మహేష్ వినోద్ ప్రణయ్ పాల్గొన్నారు

# తురకక్కాశ కుల సంక్షేమ సంఘం కమిటీ ఏర్పాటు

**జనసముద్రం న్యూస్ జూలై 4**



జగిత్యాల జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ,ఉపాధ్యక్షులు సయ్యద్ హస్సేన్ ,పార్లమెంట్ ఇంచార్జ్ షేక్ కరీం సమక్షంలో తుర్క కాశీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సాదుల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ బాషా, క్యాషియర్ సయ్యద్ కాలియా , కొడిమ్యాల మండలం కమిటీ అధ్యక్షులు షేక్ చాంద్ ,ప్రధాన కార్యదర్శి షేక్ ఒలి ,నెమలికొండ గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సత్తార్ ,ప్రధాన కార్య దర్శి సయ్యద్ సాదుల్లా , రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ ఆదేశాల మేరకు కమిటీలు ఏర్పాటు చేసి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో షేక్ ఇమామ్ సయ్యద్ అలీ మాట్లాడుతూ తుర్కాశ కులాన్ని ప్రభుత్వం గుర్తించేలా తెలంగాణ రాష్ట్ర మంతట అన్ని జిల్లాల్లో ప్రజలందరూ కృషి చేయాలని తమ తమ నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కలెక్టర్లు సంప్రదించి వినతి పత్రాలు అందజేయాలి తుర్కాశకులం అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించే వరకు అందరం ఐక్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం మా కులాన్ని గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు

# బహిరంగ సభను విజయవంతం చేయండి.

- **ఇల్లందకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు**

**జనసముద్రం న్యూస్ జూలై 4 ఇల్లంతకుంట**



4వ తారీఖున సాయంత్రం నాలుగు గంటలకు ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నందున ఎల్బి స్టేడియంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, అన్ని శాఖల మంత్రివర్యులు హాజరుకానున్నారు. కావున 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు రావాలని పిలుపునిచ్చారు. జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆత్మీయ సమ్మేళనంకు రావాలని కాంగ్రెస్ పార్టీ చరిత్రలో గ్రామ శాఖ అధ్యక్షులు కలవడం సువర్ణ అవకాశం అన్నారు. కేంద్రంలో మరియు మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఇప్పటినుండే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం అధికారంలోకి తేవడానికి కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు గోడిషాల పరమేష్, చిరంజీవి, గోపాల్ రెడ్డి ,శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ ఎం కోదండరాం గారిచే కళా ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య గారిని శాల్వా మెమొంటోతో సన్మానించినారు

**జన సముద్రం న్యూస్ జులై 4 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం అలవాల రవి ఆర్సి**



కళా ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా ఈటా ప్రాంతంలో కళా ప్రదర్శనకు గాను గిన్నిస్ వరల్డ్ రికార్డులో పేరు నమోదు చేసుకున్న డాక్టర్ గుంటి పిచ్చయ్య ను అభినందించిన తెలంగాణ రాష్ట్ర జన సమితి అధ్యక్షులు తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక ప్రొఫెసర్ ఎం కోదండరామ్ గారు తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయం నాంపల్లి నందు ఘనంగా సత్కరించారు డాక్టర్ గుంటి పిచ్చయ్య గారు తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్ని శ్రీకాట్ పొందడం మన రాష్ట్రానికి గర్వకారణం అని అభినందించారు డాక్టర్ గుంటుపిచ్చయ్య గారు డాక్టర్ గుంటి పిచ్చయ్య గారు సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల కేంద్రమునకు చెందినవారు కావడం మనకు గర్వకారణం అని తెలిపారు ఈ అవార్డు రావడం పట్ల పలు స్వచ్ఛంద సంస్థలు అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు స్వర శ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు గారు మరియు టాటా హెల్త్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ లుర్ద్ కాకుమాను జ్యోతి గారు పార్సపరిమల ఫౌండేషన్ చైర్పర్సన్ డాక్టర్ పరిమళ గారు పలువురు అభినందనలు తెలియజేశారు

# బొద్దుగొండ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ( సబ్ సెంటర్) ని ఆకస్మికంగా సందర్శించిన

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్.

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై.4



మహబూబాబాద్, జిల్లా గూడూరు మండలం బొద్దుగొండ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ( సబ్ సెంటర్) ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో అధికంగా వ్యాపించే సీజనల్ వ్యాధుల నివారణపై తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ లను, మలేరియా, డెంగ్యూ సంభంధిత ఆర్డిటి కిట్ల నిల్వలను సరిచూసుకోవాలని, లేనట్లైతే జిల్లా ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకెళ్లి నిల్వలను సమకూర్చుకోవాలని, అన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, అతిసారం వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రతి శుక్రవారం డ్రై డే ను ప్రజలు పాల్గొనే విధముగా అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తూ, దోమల నివారణ చర్యలు తీసుకోవాలి అని, గ్రామస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు ఇంటింటా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వర్షాలు ఎక్కువగా వున్నట్లైతే గర్భిణీ స్త్రీలు కాన్పు కు దగ్గరగా వున్నవారిని ఆసుపత్రిలో ముందుగానే చేర్చుకొని ప్రసవం పిదప వారిని పంపించాలని పేరుకొన్నారు. టిబి ముక్త్ భారత్ కార్యక్రమములో భాగముగా 2025 నాటికి భారతదేశం క్షయ వ్యాధినిర్మూలన దిశగా పురోగతిని వేగవంతం చేయడము లో క్షేత్ర స్థాయి సిబ్బంది , ప్రజలలో అవగాహన కల్పించి వల్నరబుల్ జనాభా కు క్షయ నిర్ధారణ పరీక్షలు చేపించి పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స అంధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి. రాజు, ఎం ఎల్ హెచ్ పి ప్రశాంత్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ ను తనిఖీలు చెయ్యాలి

- ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి వినతి

జనసముద్రం న్యూస్ జులై 4 హుజురాబాద్



హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల మరియు కళాశాల బస్సులను తనిఖీలు చేసి ఫిట్ నెస్ లేని బస్సు లను సీజ్ చేయాలని, స్పెషల్ డ్రైవ్ చెయ్యాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచె వేణుకి గురువారం వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభం మైన నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీలు చేయాలని అలాగే ప్రతి బస్సుకు ఎడమవైపు, వెనుక స్కూల్ పేరు చిరునామా, ఫోన్ నెంబర్లు మరియు ఫాస్టడ్ కిట్ ఉండే విధంగా చూడాలని ఫైర్ సేఫ్టీ బస్సు కిటికీలకు జాలీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో కొన్ని ప్రవేట్ పాఠశాల బస్సులో సామర్థ్యానికి ఎక్కువగా విద్యార్థులను ఏక్కించుకుంటున్నారని అలాగే అనుమతి లేకుండా ఫిట్ నెస్ లేకుండా తిరుగుతున్నాయని వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అలాగే బస్సుల పత్రాలను, డ్రైవర్ సామర్థ్యాలను డ్రైవర్ లైసెన్స్ లను పరిశీలించాలని నిబంధనలు పాటించని ఫిట్నెస్ సర్టిఫికెట్స్ లేనటువంటి ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గణేష్, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించి కాలనీలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 3




కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా గురువారం నాడు ఎల్లమ్మబండ పరిధిలోని మొగులమ్మ కాలనీ లో నిర్మాణ పనులు జరుగుతున్న డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి కాలనీలో పాదయాత్ర చేసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొగులమ్మ కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు ఇటీవలే పూర్తయ్యాయి కాబట్టి త్వరలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా మొదలుపెట్టి యుద్ధప్రాతిపదికన నాణ్యమైన సీసీ రోడ్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణ పనులు పూర్తయిన సీసీ రోడ్లను మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, జాన్, సి హెచ్ భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, ప్రదీప్, కటికరవి, కృష్ణ, నరసింహా, ప్రసాద్,శ్యామ్సన్, విక్రమ్, కనకయ్య, నాగరాజు, వర్క్ ఇన్స్పెక్టర్స్ రవి కుమార్ మరియు శ్రీనివాస్, సూపర్వైజర్ శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని టి ఎన్ టి యు సి శీతల రోశపతి డిమాండ్

జన సముద్రం న్యూస్ జూలై 4 హుజూర్నగర్ నియోజకవర్గ ప్రతినిధి అలవాల రవికుమార్



ది,03/07/2025 హుజూర్ నగర్ సార్వత్రిక సమ్మెలో సకల జనులు పాల్గొని విజయవంతం చేయాలి శీతల రోషపతి. హుజూర్నగర్ లో స్కీం వర్కర్స్ ఆశ మిడ్డి మిల్స్ సమ భావన గ్రూపు సంఘాలు ఉపాధి హామీ పథకం అంగన్వాడి తదితర మహిళా సంఘాల విస్తృత సమావేశంలో రోషపతి పాల్గొని మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచడం మిగతా వర్కర్స్ కు పెంచకపోవడంతో తక్షణమే మిగతా వారికి కూడా పెంచి బెనిఫిట్స్ స్కీమ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలని కోటీశ్వరులను చేస్తానని పెద్దపెద్ద మాటలు మాట్లాడిన రేవంత్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అడుగుపెడుతున్న ఈరోజు వరకు ఇస్తానన్న గ్యాస్ బండకి 500 రూపాయలు సబ్సిడీ ఇస్తానని ఇంతవరకు అందట్లేదని మహిళా కార్మికులు వాపోయారు తక్షణ అమలు అయ్యేటట్టు చూడండి లేకుంటే రాబోయే స్థానిక ఎన్నికలలో ఈ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని రోషపతి అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వివిధ రూపాల్లో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చటం అన్యాయమని అది ఇప్పుడు విస్తృతంగా అమలు చేయాలని ప్రయత్నించడం ఘోరమని తక్షణమే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని లేకుంటే ఢిల్లీలో రైతుల పోరాటం వల్ల కొన్ని రాష్ట్రాలు ప్రభుత్వాలు మార్పు జరిగాయో రైతు ఉద్యమాలల్ల ఎలా వచ్చిందో ఈ కార్మిక ఉద్యోగులు పోరాటంలో కూడా కేంద్ర బిజెపి ప్రభుత్వం మార్పుకి బాటసగా మారుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హుజూర్నగర్లో ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లుని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పంచుతామన్నారు ఇప్పుడు సంవత్సరం దాటిన ఒక ఇల్లు పంచలేదని ఇప్పుడైనా పంచాలని మహిళలు కోరుతున్నారని ఈనెల తొమ్మిదో తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్క మహిళ ఉద్యోగి స్కీం వర్కర్స్ పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నాయకులు గుండెబోయిన వెంకన్న మంగమ్మ పద్మ చంద్రకళ స్వరూప నాగమణి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బంది

జన సముద్రం న్యూస్ జూలై 4 సంగారెడ్డి హత్నూర మండలం. క్రైమ్ రిపోర్టర్ ఖాజా పాషా




సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో అపరిశుభ్రత సమస్య గ్రామానికి సమీపంలో ఉన్న దేవులపల్లి దగ్గర సుగుణ కంపెనీ నుంచి వస్తున్న దుర్వాసన వల్ల గ్రామస్తులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు గ్రామస్తులు అనేక సార్లు కంపెనీ యజమాన్యం ని మరియు అధికారులను కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు దుర్వాసన కారణంగా పొల్యూషన్ బయటికి వచ్చి చిన్న పిల్లలు సహా ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బంది పడడం జబ్బుల పాలవ్వడం జరుగుతుంది ఇప్పుడు వచ్చేది వర్షాకాలం కారణంగా ఈ అపరిశుభ్రత వల్ల గ్రామస్తులు ఇంకా ఎక్కువ రోగాల బారిన పడటం అవుతుందని కంపెనీ యజమాన్యానికి అధికారులకి ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా తక్షణమే చర్యలు తీసుకొవాలని అధికారులకు కంపెనీ యజమాన్యానికి గ్రామస్తులు కోరుతున్నారు

# హుజురాబాద్ పట్టణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- ఇంటి ఇంటికి మన కౌశిక్ అన్న కార్యక్రమంలో చెక్కుల పంపిణీ

జనసముద్రం న్యూస్ జూలై 4 హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండాలన్న బాధ్యతతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నాం. ప్రతి కుటుంబం పట్ల మా వంతు కర్తవ్యం నిర్వర్తించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే శ్రీనివాస్, కౌన్సిలర్లు ముత్యం రాజు, తిరుమల్ రెడ్డి ,యాదగిరి, కుమార్, కొండ్ర నరేష్, అనిల్, పూర్ణచందర్, కుమారస్వామి, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఇమ్రాన్, రమా, కిషన్, ప్రతాప్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జన సముద్రం న్యూస్ జూలై 4 నల్గొండ జిల్లా. దేవరకొండ




దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య పంక్షన్ తెలుగుపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బొడ్డుపల్లి బాలయ్య మనవరాలు పుట్టినరోజు వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, బిఆర్ఎస్ మండల కార్యదర్శి చాట్ల రాములు, మైనంపల్లి ప్రవీణ్, ఓర్సువెంకటయ్య,రామచంద్రం, బిఅర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శ్రీనివాస్ ను పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.04) జనసముద్రం న్యూస్



యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,భారత్ టుడే స్టాఫ్ రిపోర్టర్ భువనగిరి శ్రీనివాస్ తండ్రి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.గురువారం రోజున వారి ఇంటికి వెళ్లి పరమార్శించి మనో ధైర్యాన్ని కల్పించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.వారితో పాటు యాదగిరిగుట్ట టీజేయు మండల అధ్యక్షులు రాజు,సీనియర్ జర్నలిస్టు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో లంబాడీల జనాభా ప్రకటించాలి,

- రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడి ఎమ్మెల్యే లకు స్థానం కల్పించాలి,
- లంబాడ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు, దాస్ రాం నాయక్,

జన సముద్రం న్యూస్, భీమారం జులై 4:



లంబాడి హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు భూక్య రాజ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని భీమారం మండల కేంద్రంలో గురువారం రోజున ఏర్పాటు చేశారు, సమావేశానికి లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రా %శీ% నాయక్, రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్ పాల్గొన్నారు, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు దాస్ రా%శీ% నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్రకుల సర్వేలో లంబాడీల జనాభాను బహిర్గతపరచాలని, రాష్ట్ర ప్రభుత్వ మంత్రిమండలిలో లంబాడి సామాజిక వర్గం ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని లంబాడి కులస్తులు ఏ రాజకీయ పార్టీలో ఉన్న కుల పరంగా ఐకమత్యంగా ముందుకు వెళ్లాలని అప్పుడే మన హక్కులను సాధించుకోవచ్చు నాని అన్నారు, రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులు సాగు చేసుకుంటున్నా పోడు, భూముల సమస్యలను పరిష్కరించాలని లంబాడీలు దేశవ్యాప్తంగా మాట్లాడుతున్న గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని, షెడ్యూల్ తెగల 10 శాతం రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని, షెడ్యూల్ తెగల రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14% శాతానికి పెంచాలని, సేవాలాల్ మహారాజ్ జయంతి కి ప్రభుత్వం ఐచ్చిక సెలవు దినంగా కాకుండా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని, ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ జీవో నెంబర్ 18 ద్వారా ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం షెడ్యూల్ తెగల రిజర్వేషన్ అమలు చేయాలని, మైదాన ప్రాంతంలోని షెడ్యూల్ తెగల ప్రజల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డ తండాలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని షెడ్యూల్ తెగల పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలని , షెడ్యూల్ తెగల ప్రజల కోసం ఏర్పాటుచేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని, షెడ్యూల్ తెగల ప్రజల కోసం కేటాయించబడిన రుణాలను వెంటనే విడుదల చేయాలని, అన్నారు ఈ కార్యక్రమంలో లంబాడ సంఘం నాయకులు సమ్మయ్య, అమర్ సింగ్ నాయక్, శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, దేవ నాయక్, భూక్య రాజేష్ నాయక్ పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25,31,000/- విలువ కలిగిన చెక్స్ ను 16 మంది పెషేంట్స్ కు అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి.

**జనసముద్రంన్యూస్: అనపర్తి నియోజికవర్గం, జులై:04**

అనపర్తి నియోజకవర్గంలో రామవరం గ్రామంలో సీఎం సహాయ నిధి నుండి అనపర్తి నియోజకవర్గం సంబంధించిన 16 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25,31,000/- విలువ కలిగిన చెక్స్ ను 16 మంది పెషేంట్స్ కు అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక మంది అనారోగ్యనికి గురైన వారికి వైద్య ఖర్చు నిమిత్తం సహాయం అందజేయడం జరుగుతుంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం నందమూరి తారకరామారావు హయాంలో, తర్వాత కాంగ్రెస్ హయంలో కూడా ఈ పథకాన్ని అమలులో వుంది, తర్వాత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కూడా ముఖ్యమంత్రి సహాయనిధి అమలు చెయ్యడం జరిగింది. కానీ 2019 నుండి 2024 మాత్రం చాలా పెద్ద ఎత్తున సంక్షేమం అందించమని గొప్పలు చెప్పుకున్న మీరు ఈకార్యక్రమాన్ని చేపట్టలేదు. అలాగే ఎవరైతే పేదలు ఇబ్బందులలో వున్నారో, వారాందరూ ఏదైయితే అనారోగ్యనికి సంబంధించి చికిత్సకు సంబంధించి ఎంతో



కొంత సహకారంగా ఉండాలి అని ఆరోజు ముఖ్యమంత్రి సహాయక నిధిని ప్రారంభించడం జరిగింది. అలాగే 2014-19లో అనపర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి దాదాపుగా 12 కోట్ల రూపాయలతో మంజూరు చేయించడం జరిగింది. కానీ 2019 - 2024 ముఖ్యమంత్రి సహాయక నిధి పథకం దాదాపుగా పడకేసిన పరిస్థితి. ఏదో అతి కొద్ది మందికి సహాయం అందించడం జరిగింది. గత ప్రభుత్వం హయాంలో అత్యద్భుతంగా సంక్షేమం చేశామని చెప్పుకునే పార్టీ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ఎందుకు అమలు చేయలేదని అడుగుతున్నాను. మరల ఇవాళ కూటమి బ్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 350 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు వైద్య నిమిత్తం అందించడం జరుగుతుంది. ముఖ్యంగా అనపర్తి నియోజకవర్గంలో కూడా ఈరోజు దాదాపుగా 25 లక్షల రూపాయలు సహాయక నిధి పథకం కింద 16 మందికి చెక్కులు గాని, ఎల్ఓసి గాని అందించడం జరిగింది. ఈ సంవత్సర కాలంలో కూడా దాదాపుగా 55 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు అందించడం జరిగింది .ఏదైతే పేదలు వైద్యం నిమిత్తం పెద్ద ఎత్తున ఖర్చు చేసారో వాటిని తగ్గించాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీని ద్వారా ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. సంక్షేమం అనేది నందమూరి తారక రామారావు మొదలు పెట్టడం జరిగింది. ఇవాళ కేంద్ర ప్రభుత్వం కూడా ముఖ్యంగా పేదలకి వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్ళడం జరుగుతుంది. వీటన్నిటికి అనుగుణంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీయే నాయకులు, అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల నాయకులు పాల్గొన్నారు.

# చదివే ప్రతి విద్యార్థికి తల్లి ఖాతాలో రూ.15 వేలు

- త్వరలో రైతు ఖాతాల్లో తొలి విడుతగా అన్నదాత సుఖీభవ డబ్బులు
- ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చే ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఓడి చెరువు,జన సముద్రం న్యూస్,జులై 04:-**

ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15000 లు తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం జమ చేస్తోందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఓడి చెరువు మండలం తుమ్మల కుంట్లపల్లి పంచాయతీ లోని తుమ్మల కుంట్ల పల్లి,తాటిమేకల పల్లి,పెద్ద సానివారిపల్లి గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటి కార్యక్రమానికి వెళ్ళారు. "సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో భాగంగా భాగంగా ఇంటింటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. వారి నుంచి పల్లె సింధూర సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుతలో రూ.7వేలు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట మేరకు 90 శాతం హామీలను





నెరవేర్చామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు రూ.4000లు, రూ.6000లు, రూ.15,000 లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించిందని, అంతేగాక పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేస్తామన్నారు. అలాంటి పేదల కన్నీళ్లు తుడిచి వారికి అన్ని విధాలుగా అండగా ఉండి ఒక ధైర్యాన్ని ఇచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీకి ఉన్నారని కొనియాడారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం లో ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నాము. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, తల్లికి వందనం,పల్లె పండుగ కార్యక్రమం కింద దాదాపు రూ.4,500 కోట్ల తో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు.

## విద్యార్థులకు గణితం బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

తుమ్మలకుంట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి, 4 వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గణితం బోధించారు. గణితంలో స్థానం విలువ,ముఖ విలువ గణితాన్ని విద్యార్థులకు ఎమ్మెల్యే బోధించారు. ప్రభుత్వం నుంచి పాఠ్య పుస్తకాలు,బ్యాగ్ లు విద్యార్థులందరికీ అందాయా అని ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్నం మంచి భోజనం అందిస్తునారా,గుడ్డు,చిక్కి ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగారు. అన్ని బాగున్నాయని విద్యార్థులు పేర్కొనడంతో అయితే మీరు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని ఎమ్మెల్యే విద్యార్థులను కోరారు.

## గొర్రెలకు నులిపురుగుల మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

తుమ్మల కుంట్లపల్లి లో ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా సుధాకర్ నాయుడు అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి పార్టీల నాయకులు మండల టీడీపీ కన్వీనర్ జయ చంద్ర,మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి,సర్పంచ్ శ్రీదేవి రవి నాయుడు, రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, టీడీపీ నాయకులు శ్రీరాములు, వెంకటాపురం సర్పంచ్ శంకర్ రెడ్డి,ఎంపీటీసీ శ్రీనివాసులు,టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా డాక్టర్ జాకీర్ అహమ్మద్, రాజారెడ్డి, జయమ్మ, బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి, బోయ శివారెడ్డి, హరూన్, ముని నాయుడు, వెంకటేష్ నాయుడు, జనార్ధన్ రెడ్డి , నాగరాజు, శ్రీనివాసులు, కుర్లి గంగిరెడ్డి, కంచి సురేష్ ,ఇర్ఫాన్, ఇర్షాద్, ఆంజనేయులు, గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, సోమశేఖర్, అంజి కూటమి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, జూలై 04:-**

ఆరోగ్యమే మహాభాగ్యం అని,ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని క్షయ వ్యాధి గ్రస్తులతో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టిక ఆహార పదార్థాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో 1172 మంది టీబీ పేషెంట్లు చికిత్స పొందుతున్నారని అన్నారు. వారికి జిల్లాలో గల రెండు కంపెనీల సహకారంతో పౌష్టికాహారం ఆరు నెలల





చొప్పున అందించనున్నారు. ప్రతి పేషంటు పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు కూడా తీసుకోవాలని అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. తొలుత జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ క్షయ వ్యాధి రోగులకు 1 కేజీ కంది బేడలు,1 కేజీ రాగి పిండి,1 కేజీ గోధుమపిండి,1 కేజీ శెనగపిండి,1 కేజీ వేరుశెనగ నూనె,30 కోడిగుడ్లు, 250 గ్రాముల చిక్కి బర్ఫీలు,1 కేజీ శనగలు,8 రకాల పౌష్టికాహార పదార్థాల కిట్టును క్షయ వ్యాధి గ్రస్తులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పాన్సర్స్ సింగ్వూ కంపెనీ ప్రతినిధులు శ్రీరాములు,ఏజీ అండ్ పి కంపెనీ ఆదిత్య,డిఎస్ఓ వంశీకృష్ణ,డి సి హెచ్ ఎస్ డాక్టర్ మధుసూదన్,డి ఎల్ ఏ టి ఓ డాక్టర్ ఎస్ ఏ సునీల్ కుమార్,ఎం ఓ డి టి సి డాక్టర్ గాయత్రి,టీ బి సిబ్బంది మరియు టీబి పేషెంట్స్ పాల్గొన్నారు.

# సంతాన గోపాల జగన్నాథ స్వామి వారి శ్రీ రామావతారము



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 4 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయం లక్ష్మీపురం గ్రామంలో కొలువైయున్న శ్రీ వెంకటేశ్వర మరియు గోపాల జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవంలో దశావతారాలలో భాగంగా గురువారం నాడు ఏడవ రోజు రామవతారం లో భక్తులకి దర్శనమిచ్చారు

# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యానవన అధికారి.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 4 ద్వారకాతిరుమల మండల ప్రతి నిధి.**

ద్వారకాతిరుమల మండల నూతన ఉద్యానవనాధికారిగా బాధ్యతలు స్వీకరించిన పి అమర్నాథ్ గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు నల్లజర్ల వారి క్యాంపు కార్యాలయం నందు ఆయనకు మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా నియమితులైన పి అమర్నాథ్ తో మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆకాంక్షించారు

# సాధికారత కోసం ఆర్థిక సాయం అందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 4 ద్వారకాతిరుమలమండల ప్రతినిధి**

రాష్ట్రంలో అట్టడుగున ఉన్న పేద ప్రజల సాధికారత కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి ఫోర్ కార్యక్రమంలో పలువురు భాగ్యస్వాములు అవుతున్నారు ఇందులో భాగంగా గురువారం నాడు ద్వారకా తిరుమల కు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి రత్నాజీ, గువ్వల మావుళ్ళు, గోరంట్ల చంద్రశేఖర్ సౌజన్యంతో 25,000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సొమ్మును చెక్కు రూపంలో స్థానిక ఎంపీడీవో ప్రకాష్ అందజేశారు పేదరికం నిర్మూలనలో భాగ్య స్వాములు కావడం పలువురికి ఆదర్శనీయమని ఎంపీడీవో అభినందించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శామ్యూల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి) పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లోనే ప్రజలకు మేలు జరుగుతుంది : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్ , జూలై 3 , వెల్దుర్తి**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి లో సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. పింఛన్లు, విద్యుత్ సబ్సిడీలు సక్రమంగా అందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

# బదిలీ అయినా పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు సభ.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 4 ద్వారకా తిరుమల మండల ప్రతినిధి.**

ఏలూరు జిల్లా భీమడోలు సర్కిల్ పరిధిలోని ద్వారకాతిరుమల మరియు భీమడోలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీ అయిన పోలీస్ సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు కార్యక్రమాన్ని భీమడోలు సర్కిల్ సిఐ విల్సన్ ఆహ్వానించారు ద్వారకాతిరుమల ఎస్ఐ సుధీర్ మరియు భీమడోలు ఎస్సై తదితరులు బదిలీలపై వెళ్లిన ఏడుగురు భీమడోలు సిబ్బంది మరియు నలుగురు ద్వారక తిరుమల సిబ్బంది ఘనంగా సన్మానించారు వారి సేవలను గుర్తించి వారు చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు సీఐ విల్సన్ మాట్లాడుతూ పోలీస్ డ్యూటీ లో బదిలీలు అనేవి సర్వసాధారణం కానీ ఎక్కడ ఉన్న కుటుంబ సభ్యులతో కలిసి ఉండే అవకాశం లభించాలి అని అభిప్రాయపడ్డారు బదిలీ అయినా సిబ్బందితో వారి గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ భీమడోలు సర్కిల్ పోలీసులు హృదయపూర్వకంగా వీడ్కోలు పలికారు

# మొహర్రం పండుగ సందర్భంగా పీర్లకు ప్రత్యేక సధింపులు చెల్లించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..

- డీలర్ ఎజాస్ బ్రదర్స్ ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్న మంత్రి ...



**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 04:-**

రాయచోటి పట్టణం మాసాపేట లక్ష్మీ హాల్ దగ్గర య అల్లాహ్ య అలీ ఫాతిమా హుస్సేన్ వారి ఆధ్వర్యంలో జరిగే మొహర్రం పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, చదివింపులు చదివించారు ... ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీ బజార్ లో గల డీలర్ ఎజాస్ బ్రదర్స్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి వారిచ్చిన తేనేటి విందులో పాల్గొన్నారు....

# చిన్నమండెం మొహరం పండుగ ఉత్సవానికి రాష్ట టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ని ఆహ్వానించిన ఉత్సవ కమిటీ సభ్యులు



**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 4**

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం టౌన్ లో శనివారం 05:07:2025 జరుగు శ్రీ హజరత్ గంధపు పీరు (పీర్ల పండుగ) కార్యక్రమానికి ఉత్సవ కమిటీ సభ్యులు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని తన కార్యాలయంలో కలుసుకుని పీర్ల పండుగ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించినారు.

# విధ్వంసం నుండి సుపరిపాలనకు తొలి అడుగు

- ఒంటిమిట్టలో టిడిపి నేతలు

**ఒంటిమిట్ట జన సముద్రం న్యూస్ జూలై 4**




వైసిపి విధ్వంసం పాలను నుండి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సుపరిపాలనకు తొలి అడుగు పడిందని తెలుగుదేశం పార్టీ నేతలు వెల్లడించారు ఒంటిమిట్ట మండల కేంద్రం ఆంధ్ర భద్రాద్రి శ్రీ కోదండ రాముని సన్నిధి నుంచి సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమం గురువారంనిర్వహించారుటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు రాజంపేట టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కుంభకోణాల ప్రభుత్వానికి ప్రజలు గుడ్ బై చెప్పారన్నారు కూటమి ప్రభుత్వ హయాంలో సుపరిపాలనకు బీజంపడిందన్నారు సుపరిపాలనకు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలన లో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ఇంటింటికి చేరాయి అన్నారు. రాష్ట్ర కల్లుగీత కార్మిక శాఖ మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మాట్లాడుతూతల్లికి వందనం ఊహించిన విధంగా ఇంట్లో ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉన్నా అందరికీ డబ్బులు పడడంతో వారి కుటుంబాల్లో సంతోషాలు అవధులు దాటాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి హరి ప్రసాద్ మాట్లాడుతూఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం కానుంది అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలు పేదరికం లేని రాష్ట్రంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రకాపుకార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటిమిట్ట మండలంలో కూటమి అభ్యర్థులను గెలిపించి తెలుగుదేశం పార్టీకి బహుమతిగా అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి నల్ల గొండు వెంకటసుబ్బారెడ్డి సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కట్టా నారాయణతెలుగుదేశం పార్టీ నాయకులు బండారు నటరాజు పామూరు సుబ్రమణ్యం మామిళ్ల ఈశ్వరయ్య మోదుగుల నరసింహులు రేవిళ్ల బాల మునయ్య దిలీప్ బిబి రమణ బోగా శంకరయ్య వెంకటరమణ కట్టా వెంకటరమణ వినోద్ రెడ్డి ప్రతాపరెడ్డి మౌలాలి చౌడయ్య దత్తాత్రేయులు మదన్ తులసికట్టా విశ్వనాథ్ షేక్ షఫీ ఉల్లా సత్తార్ మరియు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా బీసీ గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారిగా బీసీ అధికారిని నియమించాలి...

- గురుకులాల సెక్రటరీకి వినతిపత్రం అందజేసిన బీసీ విద్యార్థి యువజన సంఘాల నాయకులు..



**మిర్యాలగూడ పట్టణం.జులై 4.(జనసముద్రం న్యూస్):**

నల్లగొండ జిల్లా బీసీ గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారిగా బీసీ అధికారిని నియమించాలని బీసీ యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేసారు.ఇట్టి విషయమై బీసీ గురుకులాల సెక్రటరీ బడుగుల సైదులును మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు,ఇట్టి సందర్భంగా బీసీ విద్యార్థి సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జిడయ్య యాదవ్ మరియు బీసీ యువజన సంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ లు మాట్లాడుతూ ప్రస్తుత జిల్లా ఆర్ సి ఓ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఆఫీసుకు రాకుండా సామాన్య ప్రజలు ఆఫీసుకు వస్తే కలవకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు,అదేవిధంగా బిసి గురుకుల సొసైటీలో రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ రెగ్యులర్ ఉద్యోగాలలో రోస్టర్ పద్ధతిని పాటించకుండా బీసీ అభ్యర్థులకు దక్కాల్సిన వాటా దక్కకుండా అన్యాయం జరిగిందని తక్షణమే అక్రమంగా రిజర్వేషన్ కు మించి నియమించబడ్డ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించి బీసీ అభ్యర్థులకు న్యాయం చేయాలని బీసీ గురుకుల సెక్రటరీ ని కోరామని తక్షణమే స్పందించిన బీసీ గురుకులాల సెక్రటరీ తగిన చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టుగా తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిళ్ల సతీష్,చిలకల మురళి,చీమట రవి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాధవరం కస్పాలో పర్యటించిన శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, సుగవాసి బాలసుబ్రమణ్యం లు..

- ఈ ఏడాదిలో టమోటా, కర్బూజా,దోస పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టాల పాలు..
- మామిడికి ధరలు లేక తోటల్లోనే వదిలేసామంటూ నేతల ఎదుట ఆవేదన వ్యక్తం చేసిన రైతన్నలు.
- వైఎస్ఆర్ సిపి కార్యకర్త దర్బార్ బాష కుమారుల హాకీకా కార్యక్రమంలో పాల్గొన్న నేతలు...

**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 4**





రాయచోటి మండలం మాధవరం కస్పాలో శుక్రవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి లు పర్యటించారు. ఆత్మీయ అనురాగాలతో, పేరుపేరునా పలకరించి, ప్రజల కష్ట సుఖాలను ,యోగ క్షేమాలను తెలుసుకున్నారు. రైతులు, ప్రజలతో మమేక మయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అదును దాటి పోతున్నా సరైన వర్షాలు లేవని వారి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ,కూలీ పనులు తగ్గాయని, పాల రేట్లు తగ్గాయని వివరించారు. ఈ ప్రభుత్వంలో రైతు భరోసా పెట్టుబడి నిధులు అందక రైతులము చాలా ఇబ్బందులు పడుచున్నామంటూ నేతల రెడ్డి ఎదుట రైతన్నలు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.జగన్ ప్రభుత్వంలో ప్రతి ఏటా రైతు భరోసా డబ్బులు అందేవని, పంటలు నష్టపోతే ఇన్ ఫుట్ సబ్సిడీ, పంటల బీమా అందేదని, ఈ కూటమి ప్రభుత్వంలో సంవత్సరం దాటిపోయినా రైతు భరోసా ఇవ్వడంలేదన్నారు. పంటలు నష్టపోయిన ఎటువంటి పరిహారం రాక ఎన్నో ఇబ్బందులును ఎదుర్కొంటున్నామన్నారు. ఈఏడాది లోనే మామిడి టమోటా, కర్బూజా, దోసతదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టాలను మూటగట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి కాయలకు ధరలు లేనందున తోతాపురి, నీలం తదితర రకాలను తోటల్లోనే వదిలేసామని, అవి కళ్లెదుటే రాలి కుళ్ళిపోతున్న పరిస్థితులను తామెప్పుడూ చూడలేదని రైతులు వివరించారు. మామిడి కి గిట్టుబాటు ధరలు కల్పించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 20 వేలు పరిహారం చెల్లించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని, రైతులకు,ప్రజలకు ఎల్లవేళలా తోడుంటామని శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, బాల సుబ్రమణ్యంలు భరోసా ఇచ్చారు. మాధవరంగ్రామంలోని షేక్ దర్బార్ బాషా పిల్లల హాకీక వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి ,రమేష్ రెడ్డి, బాల సుబ్రమణ్యం లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు దివాన్, ఎంపిటిసి లు రామ్మోహన్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ నాయుడు, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి, ఉప సర్పంచ్ జయ, కౌన్సిలర్ కసిరెడ్డి నరసింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హారూన్, సుధ, ఇర్షాద్, భుట్టో,రామ్మోహన్ రెడ్డి, రెడ్డి, భాస్కర్, షేక్ గౌస్ రఘురామి రెడ్డి,పీర్,గౌస్ అలీ,అల్లా బక్ష్, ఖలీల్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగయ్య హత్య ప్రభుత్వ హత్య

- హత్యలు చేయడంలో చంద్రబాబు నెంబర్ వన్
- బాబు గారు తప్పుడు కేసులు పెట్టడం మానేయండి
- వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికారి ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 4**

కుటమి ప్రభుత్వం వచ్చి 13 నెలల కాలం అవుతున్న ప్రజా సంక్షేమం మరిచారు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరుస్తూనే ఉన్నాదీ అని వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పల్నాడు యాత్రలో భాగంగా సింగయ్య అనే అతను ఇతర వెహికల్ తగిలి పడిపోగా అక్కడ ఉన్న ప్రజలు హాస్పిటల్ కి తీసుకెళ్దాం అని చెప్పగా పోలీసువారు వద్దు అంబులెన్స్ కు ఫోన్ చేశాము అంబులెన్స్ వస్తుంది మీరెవరు తీసుకు వెళ్ళవలసిన అవసరం లేదని పోలీసులు చెప్పి అంబులెన్స్ ఎక్కించారు సింగయ్య ఫోన్ దొరా తన భార్యతో నాకు కారు తగిలింది నేను హాస్పిటల్ కి వెళుతున్నాను అని ఫోన్ ద్వారా తన భార్యకు యోగక్షేమాలు తెలియజేశారు అంత బాగా ఉంది అని అతను హాస్పిటల్ పోయేలోపు ఎలా చనిపోయారు సింగయ్య దీని మీద నిదానిద్దారాలు తేల్చాలి ప్రభుత్వం సిబిఐ ఎన్కొరీ వేసి సింగయ్య హత్య వెనకాల ఉన్న కుట్రను బయటికి తీయాలి కేవలం జగన్మోహన్ రెడ్డి గారిని ముద్దాయిని చేయాలని సింగయ్యను హత మార్చారు జగన్మోహన్ రెడ్డి గారిని కేసులో ఇరికిచ్చేదానికి ఒక నిండు ప్రాణం తీయాలి చంద్రబాబు గారు ఎలాగైనాడు జగన్మోహన్ రెడ్డి గారిని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నాడు చంద్రబాబు నాయుడు గారు నిజానికి మొదటి ముద్దాయి చంద్రబాబు గోదావరి పుష్కరాల్లో పబ్లిక్ సిటీ కోసం 29 మందిని హతమార్చారు ఇరుకు సందుల్లో మీటింగ్లు పేట్టి ఎనిమిది మందిని హత్య చేశారు వైకుంఠ దర్శనానికి వెళ్లగా క్యూలైన్లలో ఆరు మందిని తొక్కించి చంపించారు వీటన్నిటిని చంద్రబాబు నాయుడు మీద ఎందుకు కేసు కట్ట కూడదు అతనినీ ఎందుకు ముద్దాయి చేయకూడదు చంద్రబాబు నాయుడు గారినీ.. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు వెళ్లడాన్ని అడ్డుకొని ఎలాగైనా అడ్డుకోవాలని కుట్ర చేశారు కూటమి నేతలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా బలమున నాయకులు ప్రజాబలం చేసి ఉరవలేకనే కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తున్నాది కూటమి ప్రభుత్వంలో బాబు గారు చెప్పినట్టు చేయలేకపోగా కొందరు ఐఏఎస్ అధికారులను ఇబ్బందులకు గురి చేసి వారే తనంతట తాను రాజీనామాలు పెట్టి వెళ్లిపోయే పరిస్థితి ఉంది ఆంధ్ర రాష్ట్రంలో ఐఏఎస్ ఐపీఎస్ లకే తలనొప్పిగా మారిందంటే కూటమి ప్రభుత్వం ఎంత దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారో ప్రజలంతా కూడా గమనిస్తున్నారు భవిష్యత్తులో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలంతా సంసిద్ధమవుతున్నారు పదుల సంఖ్యలో ఇంతమందిని హత్య చేసిన చంద్రబాబు నాయుడుకి తప్పకుండా ఈ పాపాలను తగులుతాయి పశ్చాతాపడే రోజులు వస్తాయి వీటన్నిటికీ శిక్ష మానవుడు వేయలేకపోయినా కూడా దేవుడనేవాడు తప్పకుండా విధిస్తాడు అని చనిపోయిన వాళ్ళ బంధువులందరూ కూడా వేడుకుంటున్నారు ఇకనైనా చంద్రబాబు నాయుడు రెడ్ బుక్కు రాజ్యాంగం పక్కనపెట్టి ప్రజా సంక్షేమ వైపు మొగ్గు చూపాలని కోరుతున్నాం అని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిభ్యల విజయభాస్కర్ అన్నారు..

**ఎస్ టి...ఎస్ సి ల పై దాడులు అమానుషం**

జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ఒక ఎస్సి కుటుంబాన్ని అజయ్ కుమార్ అతని భార్యను మహిళ అనికూడా చూడకుండా రవిక చించి చీరను చించి లాగి అమ్మనా బూతులు తిడుతూ వాళ్ళని కొట్టరు ఇంత దారుణంగా తయారైనది కూటమి ప్రభుత్వంలో ఎస్టీ ఎస్సీ ల పైన దాడులు చేస్తున్నారు కూటమి నాయకులు ఇకనైనా ఈ దాడులు ఆపకపోతే ఎస్టీ, ఎస్సీ లత ఏకమై చంద్రబాబుకు కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతున్నామని హెచ్చరించారు జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్. మేధావుల సంఘం అధ్యక్షులు జానం రవీంద్ర యాదవ్. వైఎస్సార్ సీపీ నాయకులు శివశంకర్. శివారెడ్డి. పలువురు పాల్గొన్నారు

# పంట సాగు కొరకు అదును లో పదును కోసం ఎదురుచూపులు చూస్తున్న రైతన్న..

- రెండేళ్లుగా వర్షాలు లేక సేద్యంపై ఆసక్తి కనపరచని రైతన్నలు ....
- ధరలు లేక కుదేలైన మామిడి రైతులు ...
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం ..

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జూన్ 4**





రెండేళ్లుగా వర్షాలు లేక రైతులు సేద్యంపై ఆసక్తి చూపకపోవడంతో పాటు ఈ ఏడాదిలోని ఈ మాసం లో మరో పది రోజుల్లోపు వర్షాలు సమృద్ధిగా కురువకపోతే ఖరీఫ్ సాగు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని పలువు రైతులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఎదుట వాపోయారు. గురువారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , ఉప ఎంపీపీ సమరసింహ రెడ్డి లతో పాటు పలువురు మండలంలోని రైతులు వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు శ్రీకాంత్ రెడ్డిని కలిసి ఈ ప్రాంత రైతుల పరిస్థితులను వివరించారు. మృగశిర, ఆరుద్ర కార్తులు వెళ్లిపోయి రెండు రోజుల్లో పెద్దపుష్యాల కార్తె రానుండడం తో రైతులు అదునులో పంటలు సాగు చేసుకోవడం కొరకు పదును పాటి వర్షం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పూర్తిగా వర్షాభావం ఏర్పడడంతో రైతులు పంట సాగు పై పెట్టుబడులు పెట్టడానికి కూడా వెనకాడుతున్న పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయని ఆయన అన్నారు. గత దశాబ్ద కాలంనుండి పోలిస్తే ఈ రెండేళ్లతో పాటు ఈ ఏడాది కూడా వర్షాలు ముఖం చాటేయడంతో 40 శాతం పైబడి రైతులు సాగు చేయడంపై మక్కువ చూప లేక వెనకాడుతున్నారన్నారు. ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో తిండి గింజలు కూడా లేని దుర్భిక్ష పరిస్థితులు దాపురించే అవకాశాలు లేకపోలేవన్నారు.దోస, కర్బూజా, టమోటా, మామిడి నేరేడు ఇలా పండ్ల తోటలపై ఆశలు పెట్టుకున్న రైతులు ఈ రెండు, మూడేళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేక తోటల్లోనే వదిలేయడం తో రైతులు పూర్తిగా నష్టాలబాటలో పడ్డారన్నారు.మామిడి రైతుల దయనీయ పరిస్థితి చూస్తుంటే చలించిపోయామని అన్నారు. మామిడి సాగు చరిత్రలో ఇంత అద్వాన్న పరిస్థితులు చూడలేదని నియోజకవర్గం లోని రైతులు తన ఎదుట వాపోయారన్నారు. ఈ ఏడాది అల్లనేరేడు సాగు చేసుకున్న రైతులు పంట పక్వానికి వచ్చే సరికి ధరలు లేక చెట్లకే వదిలేసుకోవాల్సిన దుస్థితి నెలకొనడంతో చెట్లకే వదులుకోవాల్సి వచ్చిందని అన్నారు. వేరుశనగ పంట సాగు ప్రస్తుతం ఎక్కడ కూడా ఆనవాళ్లు కనిపించే పరిస్థితి లేని రోజులు చూస్తున్నామంటే రైతన్న పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో ఇట్టే అర్థమవుతుందన్నారు. వరి నారుకు కూడా బోరు, బావుల్లో నీళ్లు లేని పరిస్థితి కి కరువు ఛాయలు అలుముకున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతులపై దృష్టి సారించి రైతులకు వడ్డీ లేని వ్యవసాయ రుణాలతో పాటు , మామిడి రైతుకు నష్టపరిహారం రూపంలో చేయూతను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మైనార్టీ నాయకులు అలీ షేర్, సాహెబ్, జాకీర్, బాబ్జాన్, ఖదీర్, వైఎస్ఆర్సిపి నాయకులు లక్ష్మిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, మోహన్ కుమార్, నాగేంద్ర బాబు, నాగశేషా రెడ్డి, పలువురు మైనార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి .. ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ , మైనార్టీ నాయకులు చాన్ బాషా ను గురువారం ఎంపీపీ సుదర్శన్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకోన్నారు.

# కొయ్యలగూడెం వాసి కి అరుదైన అవకాశం

- బి జే పి జాతీయ కౌన్సిల్ సభ్యులు గా నిర్మల కిషోర్

**జనసముద్రం న్యూస్**
**కొయ్యలగూడెం మండల రిపోర్టర్**
**ఈ.మనోహర్, జూలై 03,**



భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు కొయ్యలగూడెం గ్రామానికి చెందిన శ్రీమతి బొల్లిన నిర్మల కిషోర్ కి భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలుగా నియమితులైన సందర్భంగా వారి స్వగ్రాహానికి వెళ్లి పార్టీ నాయకులు చిటికిన రమేష్ వీరవరపు నివాస్ లు సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులను ఎన్నుకునే అవకాశం అదృష్టం కొయ్యలగూడెం వాసి నిర్మల కిషోర్ రికి దక్కటం మెట్ట ప్రాంతం మరియు కొయ్యలగూడెం గ్రామం అదృష్టంగా భావిస్తూ నిర్మలా కిషోర్ కి శుభాకాంక్షలు తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో చిటికిన రమేష్ వీర వరపు నివాస్ పాల్గొన్నారు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు కాంక్షించారు.

## బిగ్ టీవీ విలేకర్ నరసింహారావు పై దాడి చేసిన దుండగులు.

### అంబేద్కర్ విగ్రహం దగ్గర బ్లాక్ బ్యాడ్జీలు ధరించి అఖిలపక్ష నాయకులతో నిరసన తెలియజేసిన విలేకరులు.



**జనసముద్రం న్యూస్ జులై 4 మహబూబాద్ జిల్లా.**
బయ్యారం మండలం బిగ్ టీవీ విలేకర్ పిల్లల నరసింహారావు పై జరిగిన దాడిని ఖండిస్తూ, ఈరోజు ఉదయం 10 గంటలకు బయ్యారం మెయిన్ సెంటర్లో అఖిలపక్ష నాయకులు, మరియు మండల విలేకరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. నిన్న సాయంత్రం సుమారుగా ఏడున్నర గంటలకు బిగ్ టివి విలేకరి నరసింహారావు గంధం పెల్లి నుండి బయ్యారం వెళు తుండగా మార్గమధ్యంలో కాపు కాసి బండి సనగోయలతో దాడి చేయడం జరిగింది. దాడి చేసిన వారు చల్లా సురేష్ వారి అనుచరులు,, బయ్యారం మండలంలో కోయగూడెం
పంచాయతీలో కొన్ని వందల ట్రిప్పులు ఇసుకను డంపు చేసి అక్రమంగా ఇసుక, తరలిస్తున్నారని వార్త రాసినందుకు అతనిపై దాడి చేశారు. ఇసుక డంపులను గంధంపల్లి నివాసి చల్లా సురేష్, గత రెండు నెలల కిందట కోయగూడెం పంచాయతీ పకృతి వనం పక్కన ఇసుక నిల్వ చేయడం జరిగింది. గ్రామస్తుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న బిగ్ టీవీ విలేకర్ పిల్లల నరసింహారావు ఇసుక దగ్గరికి వెళ్లి ఫోటోలు తీసుకొని వార్తా సమాచారం బయ్యారం మండలంలోని
మరికొంతమంది విలేకరులకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై మండల ఎమ్మార్వో, నాగరాజును వివరణ కోరగా అట్టి ఇసుకను అక్రమంగా నిల్వ చేశారని రెవెన్యూ సిబ్బందిని పంపించి సీజ్ చేయడం జరిగింది. ఇసుక డంపు గురించి వార్త రాశాడని నెపంతో చల్లా సురేష్ తన అనుచరులైన కొంతమంది రౌడీషీటర్లను పిలిపించి సత్యనారాయణపురంలో, మాట వేసి దాడి చేయడం జరిగింది. ఈ దాడిని ఖండిస్తూ బయ్యారం మండల విలేకరులు అఖిలపక్ష నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో టి డబ్ల్యూ జే వన్ ఫోర్ ట్రీ యూనియన్ జిల్లాఅధ్యక్షులు గుట్టయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తిరుమల ప్రభాకర్ రెడ్డి సిపిఎం పార్టీ నాయకులు మండ రాజన్న బయ్యారం మండల విలేకరులు ఎన్టీవీ రవి సాక్షి వీరన్న ఏబీఎన్ దినేష్ సుధాకర్ రాజ్ న్యూస్ ఉపేందర్ నవ తెలంగాణ నరేష్ ఎల్ ఎస్ పి ఎస్ రవి వెంకటపతి మరియు కొంతమంది అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు

## టా ప్ర ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

**జనసముద్రం న్యూస్ జూలై 4 హుజురాబాద్**
తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో సైదాపూర్ రోడ్డు లోని స్థానిక వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో ఇటీవల ఉపాధ్యాయునిగా పదవీ విరమణ పొందిన భారత ప్రభాకర్ ను టా ప్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శనిగరం నరేందర్, చీకట్ల సమ్మయ్య ఘనంగా సన్మానించినారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న టా ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ గత 30 సంవత్సరములుగా ఉపాధ్యాయునిగా, రిసోర్స్ పర్సన్ గా భావిభారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమ సేవలను అందించిన భారత ప్రభాకర్ ను అభినందించి నారు. పెన్షనర్స్ సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించ కుండా, ఏప్రిల్ 2024



నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇప్పటివరకు గ్రాట్యుటీ, కమ్యూ టేషన్ చెల్లించకపోవడం విచారించదగ్గ విషయమని అన్నారు. అదే విధంగా ఐదు డి ఏ లకు గాను ఒకటే డి ఏ ను మంజూరు చేసి,జూలై 2023 నుండి నూతన పి ఆర్ సి ని అమలు చేయకుండా తాత్సారం చేయడం గర్హించ దగ్గ విషయమని, వెంటనే మిగతా డీఏలను విడుదల చేస్తూ,నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాలనిరాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. పెన్షనర్స్, ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ స్కీమును తక్షణమే అమలుపరుస్తూ, పెన్షనర్ల ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి నారు. కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, రావికంటి రామకృష్ణయ్య, హుజురాబాద్ శాఖ కోశాధికారి మండల వీరస్వామి,ఉపాధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి ,జమ్మికుంట శాఖ అధ్యక్షుడు గరిగే చంద్రయ్య, సంఘ బాధ్యులు తాటిపాముల కనకయ్య, తౌటం శ్రీహరి,దొంత హరికిషన్, గుడిపాటి స్వామి రెడ్డి,కంది రాజిరెడ్డి,గాజర్ల బుచ్చిరాజం, పెద్ద పేట రమేష్,గాజ గంగయ్య, కుసుమమల్లయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి నారు.

## వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో జులై 7న

### చౌడాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

**జనసముద్రం న్యూస్ జులై 4:**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటం చేసి సాధించింది..
ఎస్సీ లంత సమానంగా రిజర్వేషన్ ఫలాలు సమానంగా అందుకోబోతున్నారు
ఎమ్మార్పీఎస్ వికారాబాద్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ
చౌడపూర్ మండల ఇన్చార్జి గజ్జల ప్రవీణ్ మాదిగ
చౌడాపూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొగులయ్య మాదిగ
అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది
జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా చౌడపూర్ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా విస్కరణ కార్యక్రమాలు చేయాలని ఎమ్మార్పీఎస్ వికారాబాద్



జిల్లా ఇన్చార్జి గట్టగళ్ళ ప్రశాంత్ మాదిగ అన్నారు. దండోరా జెండా మాదిగ మరియు అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని తెచ్చిందని అన్నారు సబ్బండ వర్గాలు కొసం వారి హక్కుల కోసం అను నిత్యం పద్మశ్రీ మందకృష్ణమాదిగ నాయకత్వంలో ముందుకు సాగుతుందన్నారు జులై 7న జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలను అవ్వనించి, దండోరా గుండె జబ్బుల కోసం, వికలాంగుల పెన్షన్లు కోసం. వృద్ధుల పెన్షన్ల కోసం, రేషన్ కోట పెంపు కోసం దండోరా పోరాటాన్ని సమాజనికి తెలియజేయండి అని కోరారు
ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు అశోక్ మండలా ప్రధాన కార్యదర్శి కుమార్ మందిపాల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొగులయ్య మల్కాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోవర్ధన్ మందపాల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శివకుమార్ యాదయ్య అనంతయ్య హుస్సేన్ సుధీర్ ఎమ్మార్పీఎస్ మండల తదితరులు పాల్గొన్నారు..

## సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### హుజూరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత

**జనసముద్రం న్యూస్ జూలై 4 హుజూరాబాద్**
"లాల్ బహుదూర్ స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటలకు" నిర్వహించే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత పిలుపునిచ్చారు.
ఈ బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్‌ఖర్గే,ఏఐసీసీప్రధానకార్యదర్శి(ఆర్గనైజేషన్) కేసివేణుగోపాల్,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క , మంత్రి వర్గం.. ఏఐసీసీ నాయకులు టీపీసీసీ సీనియర్ నాయకులు పాల్గొంటారు.
కావునఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులుకవ్వంపల్లి సత్యనారాయణ , హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితెల ప్రణవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గం లోని అన్ని మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు మహిళా అధ్యక్షురాళ్ళు హాజరవ్వాల్సిందిగా విజ్ఞప్తి. కార్యకర్తలు పార్టీ శ్రేణులు, యూత్ కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయవలసిందిగా కోరుకుంటున్నాము.



## ప్రభుత్వ పథకాలతో రైతులకు రెట్టింపు ఆదాయం : జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 04.**
వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అందించే పథకాలను వినియోగించుకుని రైతులు రెట్టింపు ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం అందించే పంటలను రైతులు సాగు చేయాలన్నారు. సబ్సిడీలో అందించే సూక్ష్మ సేద్యం పరికరాల ద్వారా ఎరువుల వినియోగం, నీటి వినియోగం పొలంలో ప్రతి అంగుళం న్యాయంగా జరుగుతుందన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో పదివేల ఎకరాల సూక్ష్మ



సేద్య పరికరాల పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
గురువారం ఉదయం నరసరావు పేట, రొంపిచర్ల మండలాల్లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఉద్యాన పంటపొలాల పరిశీలన చేశారు.
రొంపిచర్ల మండలంలోని అన్నవరం గ్రామంలో లింగయ్య చౌదరి రైతు జామతోటలో డ్రిప్పు సేద్యం పరికరాల పని తీరును పరిశీలించారు. భూగర్భ జల శాఖ వారు అమర్చే ఫ్లో మీటర్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పొలంలో ఎన్ని లీటర్ల నీటి వినియోగం జరుగుతోందో తెలుసుకునే అవకాశం ఏర్పడిందని రైతు లింగయ్య తెలిపారు.

## తురకాశ కుల సంక్షేమ సంఘం కమిటీ ఏర్పాటు





**( జనసముద్రం న్యూస్ జూలై 4 2025)**
**కొడిమ్యాల మండలం రిపోర్టర్**
జగిత్యాల జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ సమక్షంలో తుర్క కాశీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సాదుల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బాషా క్యాషియర్ సయ్యద్ కాలియా కొడిమ్యాల మండలం కమిటీ అధ్యక్షులు షేక్ చాంద్ ప్రధాన కార్యదర్శి షేక్ ఒలి నెమలికొండ గ్రామ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సత్తార్ ప్రధాన కార్య దర్శి సయ్యద్ సాదుల్లా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ గారి ఆదేశాల మేరకు కమిటీలు ఏర్పాటు చేసి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సమావేశంలో షేక్ ఇమామ్ సయ్యద్ అలీ మాట్లాడుతూ తుర్కాశ కులాన్ని ప్రభుత్వం గుర్తించేలా తెలంగాణ రాష్ట్ర మంతట అన్ని జిల్లాల్లో ప్రజలందరూకృషిచేయాలనితమతమ నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కలెక్టర్లు సంప్రదించి వినతి పత్రాలు అందజేయాలి తుర్కాశకులం అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించే వరకు అందరం ఐక్యంగా పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం మా కులాన్ని గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు

## ప్రధాన రహదారులకు ఇబ్బందులు కలిగించడమే హరితహారం లక్ష్యమా..?

**జనసముద్రం న్యూస్ జూలై 4 హుజురాబాద్**
హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో రంగాపూర్ నుండి జూపాక ,బొత్తలపల్లి, మార్గంలో హరితహారం మళ్ళీ రో విధానం ప్రభుత్వ ధనాన్ని దెబ్బకొట్టడమే కాకుండా ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగజేస్తుంది. రోడ్లనుఆనుకోని మొక్కలను నాటడం వలన చెట్లకొమ్మలు రోడ్ల మీదకు రావడం వలన గతంలో ఎదురెదురు పడిన వాహనాలను తప్పించబోయి ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయినవారు, ఇప్పటికీ కోలుకోలేని వారు కూడ ఉన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే




స్పందించిజాగ్రత్తలుపాటించాలని ప్రజలు కోరుతున్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ వెంటనే ఏర్పాటు చేయాలి

### ఎల్కతుర్తి అంబేద్కర్ సర్కిల్ వద్ద సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలి



**జనసముద్రం న్యూస్ జులై 4 ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి బస్టాండ్ వద్ద వరంగల్, సిద్దిపేట్ ,కరీంనగర్ జిల్లాలకు జంక్షన్ అయినటువంటి కూడలి వద్ద రోడ్డు విస్తరణ లో ఎటువంటి ట్రాఫిక్ సిగ్నల్స్ సైన్ బోర్డ్స్ లేనందున ప్రయాణికులు వాహనాలపై వెళ్లే క్రమంలో సిగ్నల్స్ పాయింట్స్ దారి సూచికలు లేనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎవరు ఎటు వైపు నుండి వస్తున్నారో తెలియక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని కావున వాహనదారుల ఇబ్బందులు అర్థం చేసుకొని ప్రమాదాలు జరగకముందే ముందు జాగ్రత్తగా వెంటనే సిగ్నల్ పాయింట్స్, దారి సూచికల బోర్డ్స్ ఎల్కతుర్తి కూడలివద్దఏర్పాటుచేయాలని గ్రామస్తులు ప్రయాణికులు తెలియజేస్తున్నారు

## దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె

- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
- కార్మికులకు రక్షణ భద్రత కల్పించాలి
- తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధర్ముల రామ్మూర్తి
- జులై 9 న సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

**జనసముద్రం న్యూస్ జులై 4 ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండల ఏఐటీసీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధర్ముల రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జూలై 9న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధర్ముల రామ్మూర్తి కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నటువంటి 44 చట్టాలను రద్దుచేసి నాలుకోడులుగా విభజించి పెట్టుబడిదారి వర్గానికి అనుకూలంగా మార్చుటకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తుంది. దీనివలన కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని మళ్లీ 12 గంటల పని దినాలు పెంచి పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా ఈ చట్టాలను మారుస్తున్నది, దీనికి వ్యతిరేకంగానే పాత చట్టాలనే కొనసాగించాలని సమాన పనికి సమాన



వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా అమలు చేయలేని ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా చట్టాలను మారుస్తూ కార్మికులపై పెనుబారం మోపే విధానాన్ని విరమించుకోవాలని ఏఐటీసీగా డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఆందోళన కార్యక్రమాలుచేపడతామనిప్రభుత్వానికిహెచ్చరించనైనది . కావున మధ్యాహ్న భోజన కార్మికులు 9 జూలై న వంటలు బందు చేసి హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిస్తున్నాము, కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే విధంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తున్నాం మధ్యాహ్న భోజన కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది 600 మాత్రమే, కావున భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని కార్మికులకు రక్షణ భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్, అర్థం కవిత, మౌటమ్ కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు

## మృతి రాలి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం

### కాంగ్రెస్ నాయకులు దుబ్బ తండ శ్రీనివాస్ నాయక్



**వెల్దండ,జూలై,04(జనసముద్రం న్యూస్**
పోచమ్మ గడ్డ తండా గ్రామపంచాయతీకి చెందిన డాడీ శాంతి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు దుబ్బ తండ శ్రీనివాస్,మృతి చెంది న శాంతి కుటుంబానికి 5 వేల రూపాయలఆర్థికసాయం అందజేశారు.
ఈ కార్యక్రమంలోబాలు నాయక్ మున్న నాయక్ దేశ నాయక్ కిషన్ నాయక్ సంధ్య నాయక్ గోపియా నాయక్ విమల్ నాయక్ శ్రీను మైపాల్ నాయక్ తదితరు లు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇల్లు పరిశీలన అడిషనల్ కలెక్టర్ మెట్పల్లిలో పలు వార్డ్



**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.04)(జనసముద్రం న్యూస్ ):**
మెట్పల్లి పట్టణంలోని అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లత 12,13 వార్డులలో కట్టుచున్నఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్,ఎమ్మార్వో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి మోహన్, మున్సిపల్ ఉద్యోగులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే బాలునాయక్ జన్మదిన వేడుకలు





**జనసముద్రం న్యూస్ జూలై 04 డిండి :**
దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ జన్మదినం సందర్భంగా సందర్బంగా నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరా రావు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి, యువజన కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు గడ్డమీది సాయి,యువజన కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ ఎలిమినేటి వెన్నెల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుమిత్ రెడ్డి,వంకేశ్వరంవెంకటయ్య, బాధమోని శ్రీనివాస్ గౌడ్, ఎంఎ ఖలీమ్,పల్ల ప్రభాకర్ రెడ్డి,చింతపల్లి నరేష్,నూకంవెంకటేష్,పొలంలక్ష్మణ్,భీముడు,కయ్యుమ్, ఉమర్, వావిల్లా సలయ్య,వావిల్ల అంజి,తీజ్ నాయక్, కిషన్, జంతుక వెంకటయ్య,రాజు, మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన మండల అధ్యక్షుడు తాతా గణేష్



**జనసముద్రం న్యూస్ జూలై 4**
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ రేపు 10 గంటలకు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య శ్రేణులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ పిలుపుమేరకుబయ్యారం మండలం కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు నందు రేపు 10:00 గంటలకు ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసన కార్యక్రమం కలదు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరి ప్రియ పాల్గొనడం జరుగుతుందిఅబద్ధపు హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల కనీస ప్రాథమిక సమస్యలు కూడా పరిష్కరించకుండా కాలయాపన చేస్తుంది %ఢ% ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లులు తక్షణమే మంజూరు చేయాలి అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీ వెంటనే అమలు చేయాలి రేపు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే నిరసన కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ మాజీ వార్డు మెంబెర్ మాజీ ప్రజా ప్రతినిధులను పార్టీ కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాం.

## ఎస్ఆర్ డిజి స్కూల్ ఆధ్వర్యంలో "నో ప్లాస్టిక్ డే" అవగాహన ర్యాలి




**కరీంనగర్ (జనసముద్రం న్యూస్):**
అంతర్జాతీయ "నో ప్లాస్టిక్ ' డే పురస్కరించుకుని కరీంనగర్లోని అశోక్నగర్ ఎస్ఆర్ డిజి స్కూల్ విద్యార్థులు నాకా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమము చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమములో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్ఆర్ స్కూల్స్ జోనన్ఇంచార శశధర్ గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన మనం మన ప్రకృతినినష్టపోతున్నామని,గాలి,నేల,నీరు.కలుషితమవు తుందని అన్నారు.
ప్రిన్సిపల్ మానస మాట్లాడుతూ ప్లాస్టిక్ను మన అవసరాలకు వాడకుండా ఉంటే మన ప్రకృతిని ఇంకా అందంగా పెంపొందించుకుని భావితరలకు ఏ విధమైన రోగాలు వాకుండా మంచి గాలి, నీరును అందించగల మనికాబట్టిప్లాస్టిక్వాడకాన్ని ఈ రోజు నుండి తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు లావణ్య, ప్రశాంత్, నిర్మల, శ్రీనివాస్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంట్ వైరింగ్ లైన్ సమస్యను తీర్చిన అబ్బసాని యాదగిరి యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూలై.04)జనసముద్రం న్యూస్:**
ఘట్కేసర్ మున్సిపాలిటీలోని కె ఎల్ ఆర్ నగర్ లో గత కొన్ని రోజుల నుండి కరెంటు వైరింగ్ లైను కిందకి చెయ్యి తో పట్టుకుంటే తక్కుతున్నాయి.అన్ని వైర్లు కిందకు ఉన్నందున స్థానిక ప్రజలు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ కి,మాజీ వార్డు సభ్యులు కొత్తకొండ వెంకటేష్ తెలపడంతో,వెంటనే కరెంట్ ఏఈ కి సమస్య తెలపడంతో,ఏఈ కొత్త కరెంటు స్తంభాన్ని తీపించి,ప్రమాదకరమైన కరెంటు లైన్ లైనింగ్ల మధ్య కొత్త స్తంభాన్ని చేయించడం జరిగింది.
తమ యొక్క సమస్యను తీర్చినందుకు కాలనీ ప్రజల తరపున వారికి ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ వార్డు సభ్యులు కొత్తకొండ వెంకటేష్,విద్యుత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ఎల్బీ స్టేడియం లో కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం లో ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్.



**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి )**
హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని గాంధీభవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్.మీనాక్షి నటరాజ్ అధ్యక్షతన సమీక్ష జరిగింది. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.
సమావేశాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు ఏకమవాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ఇదిపెద్దదిక్సూచి అవుతుందని మంత్రివర్యులు తెలిపారు.
కార్యక్రమానికి.ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే. ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

## నానో(ద్రవ)యూరియా వాడకాన్ని రైతులు ప్రోత్సహించాలి

### మండల వ్యవసాయ అధికారిపసునూరి వినయ్ కుమార్



**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూలై 4:**
మండల పరిధిలోని బోనకల్, చిరునోముల, రావినూతల, బ్రాహ్మణపల్లి, రామాపురం, కలకోట ముష్టికుంట్లగ్రామాలలో నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వినయ్ కుమార్ మాట్లాడుతూ... నానో యూరియా యొక్క కణాలు చాలా చిన్న పరిమాణం కలిగి ఉండటం వలన, పంటకు దాని లభ్యత 80% కన్నా ఎక్కువ ఉంటుంది. ఇది మొక్కల నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా తీరుస్తూ, ఆకులలో కిరణజన్య సంయోగక్రియను పెంచుతుంది, వేర్లలో కణజాలమును వృద్ధి చెందిస్తుంది, ఉపయోగకరమైన పిలకలను మరియు శాఖలను పెంచుతుంది. ఇది పంట ఉత్పత్తుల పోషక విలువలను పెంచుతుంది. పంట ఉత్పాదకతను పెంచి, పంట సాగు ఖర్చు తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. రైతులు 500 మి. లీ నానో యూరియా బాటిల్ ను సులభంగా ఉపయోగించవచ్చు మరియు నిల్వ చేయవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, షేక్ హుస్సేన్ సాహెబ్, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నాడు చక్కిలం వేసిన బాటలే నేడు ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉండడానికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత రాష్ట్ర స్థాయి పరిశీలికుడు పోత్నక్ ప్రమోద్ కుమార్







**జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఈరోజు పట్టణ సేవాదళ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు, మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్దార్ చక్కిలం శ్రీనివాసరావు గారి 28వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత రాష్ట్రస్థాయి పరిశీలికుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి పాల్గొని సర్దార్ చక్కిలం శ్రీనివాసరావు గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పండ్ల పంపిణీ చేయడం జరిగింది జరిగింది ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత రాష్ట్రస్థాయి పరిశీలికుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుల భౌతిక దాడులను ఎదురండి నిలబడి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి కార్యకర్తలకు గుండెలలో ధైర్యమును నింపి కమ్యూనిస్టుల కంచుకోటలను చీల్చి నలగొండ జిల్లాను కాంగ్రెస్ పార్టీ కంచు కోటగా మార్చిన మహనీయుడు సర్దార్ చక్కిలం శ్రీనివాసరావు గారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచి కమ్యూనిస్టుల ఆగడాలను అడ్డగించి కాంగ్రెస్ పార్టీని ఈ జిల్లాలో బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేసిన మహా నాయకుడు శ్రీ సర్దార్ చక్రం శ్రీనివాస్ రావు గారు వారి స్ఫూర్తితో వారి ధైర్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీ రాజీవ్ గాంధీ గారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు నల్లగొండ జిల్లా ప్రజలలో ఆనాటి యువకులను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను రాజకీయంగా చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిచ్చి నాయకత్వ లక్షణాలను పెంపొందించి ఎంతోమంది పేద కార్యకర్తలను ఈరోజు కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం చేసే స్థాయిలో నిలిపిన నాయకుడు సర్దార్ చక్కిలం శ్రీనివాసరావు గారి స్ఫూర్తితో నేడు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో శ్రీ రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిగా చేయడం కోసమే కార్యకర్తలందరూ చక్కిలం శ్రీనివాసరావు గారి ఆశయాలను అనుగుణంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అని పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి కౌన్సిలర్లు ఈరపాక నరసింహ పడిగెల ప్రదీప్ కైరంకొండ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెండ లాలరాజ్ నాకోటి రాము గ్యాస్ చిన్న సోమ రవీందర్ రెడ్డి డాకురి ప్రకాష్ షాదీ ఖానా చైర్మన్ ఎజాస్, ఫసియుద్దీన్ సిరాజ్ గుమ్మిడి రమేష్ చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేశం దాసరి మధు రషీద్ నాయినివెంకటేష్లచ్చిరామ్నాయక్రామచంద్రనాయక్ తాడూరి ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది

## జోహార్ కామ్రేడ్ యాదగిరి యుగేందర్






**జనసముద్రం న్యూస్ (జూలై 4 )**
లిపాకాల కొత్తగూడకు చెందిన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ యాదగిరి యుగేందర్ కొద్దిసేపటి క్రితం వరంగల్ హాస్పిటల్ లో తుదిశ్వాస విడిచారు.ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కమిటీ సభ్యుడగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన గత కొద్దిరోజులుగా గుండె సంభంద జబ్బుతో బాధ పడుతూ చికిత్స పొందుతున్నాడు. నిన్న సాయంత్రం డాక్టర్లు బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు.సుదీర్ఘ కాలంగా పాఖాల కొత్తగూడ కేంద్రంలో విప్లవ కార్యకర్తగా కొనసాగుతున్న కామ్రేడ్ యుగేందర్ అనేక ఆటుపోట్లను నిర్బంధాన్ని ఎదుర్కొన్నాడు.ఉద్యమం, ఉద్యమ నాయకత్వం ఎడల ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించే కామ్రేడ్ యుగేందర్ మరణం పార్టీకి, పాఖాల కొత్తగూడ వుద్యమానికి తీరని లోటు.ఆయనకు పార్టీ డివిజన్ కమిటీ తరపున విప్లవ జోహార్లు.. కామ్రేడ్ యుగేందర్ ఆశయాలను ముందుకు తీసుకుపోదాం ఆయన అంతిమయాత్ర బంధుమిత్రుల అశ్రు నయనాల నడుమ పార్టీ శ్రేణుల మధ్యన జరిగినది ఆయన అంతిమయాత్రలో కొత్తగూడ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల అశేష జనం మధ్యన జరిగినది అంతిమయాత్రలో పార్టీ కార్యకర్తలు నాయకులు గౌని ఐలయ్య సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మండల వెంకన్న గుజ్జు దేవేందర్ బూర్క వెంకటయ్య హెచ్ లింగ్య సివారపు శ్రీధర్ బుర్కా బుచ్చి రాములు డివిజన్ నాయకులు శ్రీశైలం ఏరియా కమిటీ నాయకులు రాజమల్లు రాయుడు గట్టి సురేందర్ పిట్టల దేవేందర్ గట్టి వెంకన్న జాష్లా నరేష్ మోహన్ ఎన్ రాకేష్ మరియు అన్ని గ్రామాల న్యూ డెమోక్రసీ పార్టీ కమిటీ సభ్యులు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు కొత్తపల్లి రవి తదితరులు పాల్గొన్నారు

## రేపు ఎల్బి స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయండి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
రేపు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జరిగే సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ఆలేరుఎమ్మెల్యేబీర్లఅయిలయ్య పిలుపునిచ్చారు.
ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఈ సభ కు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న హాజరుకావాలన్నారు.
జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ గారి ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందు కు వెళ్తున్న తరుణంలో రేపు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలోకాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా, ఈ మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని, దేశంలో మోడీ చేస్తున్న బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు..
తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తూ కేంద్రం మెడలు వచ్చి బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో 42% శాతం రిజర్వేషన్ కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసి ఆలోచన మేరకు రేపు ఎల్బీ స్టేడియంలో జరుగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ






**జనసముద్రం రామకృష్ణాపూర్ జూలై 4**
క్యాతనపల్లిమున్సిపాలిటీరామకృష్ణాపూర్పట్టణంలోని ఠాగూర్ స్టేడియం వద్ద గల ప్రాథమిక పాఠశాలలో యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారం తో 40మంది విద్యార్థులకు మున్సిపల్ కమీషనర్ రాజు చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సంధర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ కు సంబంధించిన సమస్యలు చెప్పగా కమీషనర్ రాజు సమస్యల పరిష్కారం కోసం స్కూల్ చుట్టూ కంచె,గేట్ ఏర్పాటు చేస్తామని తెలపడం జరిగింది.యువత జనం కోసం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ యువత స్వచ్ఛంద సేవా సంస్థ కు సహాయం చేస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు చెప్పారు..
ఈకార్యక్రమంలోదాతలుగణేష్,యువతఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి,కార్యదర్శి కరుణాకర్,మెప్మా శ్రీధర్ పేరేంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను,గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి

## - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.04)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

ఈనెల 9న దేశవ్యాప్తంగా కార్మిక,కర్షక,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను,గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలలో కార్మికులు,కర్షకులు,వ్యవసాయ కార్మికులుపెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారంరోజున సుందరయ్య భవన్ భువనగిరిలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల,గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. 2014 నుండి అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం పరిశ్రమలతో పాటు,వ్యవసాయ రంగంలోను అనేక ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందని అన్నారు.కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు



వ్యవసాయ చట్టాలు,కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవని అన్నారు.చరిత్రాత్మక ఉద్యమంతో వాటిని మోదీ ప్రభుత్వం పక్కనపెట్టి దొడ్డిదారినమరోరూపంలోఅమలకుపూనుకుంటుంద ని విమర్శించారు.కార్మిక కోడ్‌లు ద్వారా కార్మికుల హక్కులు కాలరాసి,పారిశ్రామిక యజమానులకు అధికారాలుఇవ్వడానికిప్రయత్నిస్తున్నారనివిమర్శించారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం పటిష్టం చేయడానికి బదులు,నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీని ఉరితీస్తున్నారని అన్నారు.
పని దినాలను 200కి పెంచాలన్న డిమాండ్‌ను పట్టించుకోవటం లేదని,రోజు కూలీ రూ.600 గా నిర్ణయించాలనె డిమాండ్ మోదీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదదినట్లు ఉందని అన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీనే సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలని,వేతనం పెంచాలని, ఆధార్ అనుసంధానం తప్పనిసరి వద్దు అని చెప్పిన మోదీ సర్కార్ వీటిని పట్టించుకోవడంలేదని విమర్శించారు.గ్రామీణ ఉపాధి,ఆహార భద్రత,గృహ హక్కు,విద్యుత్‌ప్రైవేటీకరణవ్యతిరేకత,దళిత,ఆదివాసీ ,మహిళా హక్కులు,కౌలు రైతులకు గుర్తింపు,మద్దతు ధరకై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లతో నిర్వహిస్తున్న సమ్మెలో గ్రామీణ నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనిజయప్రదం చేయాలని నర్సింహ కోరారు.
ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య,గంగాదేవిసైదులు,రాచకొండరాములమ్మ, జిల్లాఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శులు సిరుపంగి స్వామి, గుంటోజిశ్రీనివాసాచారి,సల్లూరికుమార్, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి (నంగార భేరి) 28వ వార్షికోత్సవ సభలో

## పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూలై 4**

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం హాల్, నందు ఎన్ హెచ్ టి ఎస్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో లంబాడి హక్కులపోరాటసమితి(నంగారభేరి)28వవార్షికోత్సవ సభలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ఆనాడు సంఘం చేసిన పోరాటాల ఫలితంగా, లంబాడి సామాజికవర్గానికి నేడు సమాజంలో ప్రత్యేక గుర్తింపు, ఆత్మగౌరవం, హక్కులు కల్పించబడ్డాయి.



తండాలనుప్రత్యేక గ్రామ పంచాయితీలుగా గుర్తించి, అమలు చేసుకోవడంలో సంఘం సఫలీకృతం అయింది.
భారత దేశ వ్యాప్తంగా ఒకే భాషను, సంస్కృతిని కలిగివున్న గోర్బోలి బంజార భాషను 8వ షెడ్యూల్లో చేర్పించాలని, మన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మాణం చేయించి పంపిచడంలో బెల్లయ్య నాయక్ గారు ఎంతో కృషి చేశారు. కేంద్రదప్రభుత్వం తక్షణమే 8వ షెడ్యూల్లో గోర్బోళి భాషను చేర్పించాలని అన్ని సంఘం డిమాండ్ చేస్తుంది. భారత పౌరులైన మనందరికి రక్షణగా వున్నా భారత రాజ్యాంగాన్ని సవరించేకుట్రలనుతిప్పికొట్టిదానినికాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉంది.
ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు,సంఘ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయండి

## -ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.04)**
**జనసముద్రం న్యూస్ ఆలేరు:**

రేపు ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఈ సభకు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న హాజరుకావాలన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్న తరుణంలో రేపు జులై 4న జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా,ఈ మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని,దేశంలో మోడీ చేస్తున్న బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తూ కేంద్రం మెడలు వచ్చి బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో 42% శాతం రిజర్వేషన్ కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసి ఆలోచన మేరకు రేపు ఎల్బీ స్టేడియంలో జరుగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక అధ్యక్షులుగా కలవల శంకర్

**జనసముద్రం న్యూస్ ,జూలై 4,రామకృష్ణాపూర్**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఖరారైంది.డబ్ల్యూజెఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పార్వతి రాజేష్,జిల్లా అధ్యక్షులు పార్వతి సురేష్, క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ కో ఆర్డినేటర్ దుస్స శివప్రసాద్ లు కమిటీ వివరాలు ప్రకటించారు.
అధ్యక్షులుగా కలవల శంకర్, ఉపాధ్యక్షులుగా తూముల భవిష్యత్, రామిడి సాయి సృజన్, కోశాధికారిగాపరికిపండ్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా మేరుగు నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎల్కటూరినరేష్, సంయుక్త కార్యదర్శిగా పోలుదాసరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు గా కందుల ప్రవీణ్, నరెడ్ల వెంకన్న సలహాదారులుగా కనుకుంట్ల సుభాష్,సభ్యులుగా కరెడ్ల రఘు,దండు సదానందం, మామిడాల రవి, పినుమల్ల సుదర్శన్ లను ఏకగ్రీవంగా సభ్యులందరి సమక్షంలో ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు.ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు మీడియాతో మాట్లాడుతూ,





క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని, జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. సంఘ సభ్యులందరి భవిష్యత్తు కోసం త్వరలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంఘాలతో చర్చించనున్నట్లు చెప్పారు.

**ఐక్యత,నిజాయితీతో మెలగడం అలవరుచుకోవాలి - పార్వతి సురేష్.**

జర్నలిస్టులందరిలో ఐక్యత,నిజాయితీ ఎంతో ముఖ్యమని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పార్వతి సురేష్ అన్నారు. నిజాయితీగా వార్తలు రాయడంతో పాటు ఇన్వెస్టిగేషన్ జర్నలిజం చేసినప్పుడే విలేకరికి సరైన గుర్తింపు వస్తుందని ఆ దిశగా అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వార్థపు అధికారులు, రాజకీయ నాయకులు జర్నలిస్టులలో అనైక్యతకు ప్రయత్నిస్తూ ఉంటారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో డబ్ల్యూజెఐ జిల్లా కోశాధికారి దేగ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు మామిడాల రవి,జిల్లా నాయకులు మాసు రాకేష్ లు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా 100 రోజుల ప్రణాళిక కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ కోతి సంపత్, రెడ్డి 25 వ వార్డు అధ్యక్షుడు సులువ చంద్రశేఖర్ ప్రారంభించారు

**జనసముద్రం న్యూస్ ,జూలై 4**
**హుజూర్నగర్ నియోజకవర్గం**

హుజూర్ నగర్ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా వందరోజుల ప్రణాళికసుస్థిర పట్టణాభివృద్ధి సాధనే లక్ష్యంగా అన్ని మునిసిపాలిటీల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ నిర్ణయం మేరకు 'ఒక చర్య- ఒక మార్పు' అనే నినాదంతో 'ప్రజలే ముందు' అన్న విధానంలో భాగంగా పట్టణాల అభివృద్ధికి బాటలు వేయనున్న ఈ ప్రణాళికను ఈ నెల రెండో తేదీ నుంచి సెప్టెంబరు పదో తేదీ వరకూ అమలులో భాగంగా ఈరోజు హుజుర్ నగర్ మున్సిపాలిటీలో 25వ వార్డులో సానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సులువ చంద్రశేఖర్ లు ప్రారంభించారు..
రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో అవగాహనా ర్యాలీలు నిర్వహించుచున్న క్రమంలో ఈరోజు హుజూర్నగర్ పట్టణంలో సీతారాం నగర్ 25వ వార్డులో ఎటువంటి



విపత్తునైనా ఎదుర్కొనే సామర్థ్యం గల పట్టణాలను రూపొందించడమే ఈ ప్రణాళిక లక్ష్యమని హుజూర్నగర్ మున్సిపాలిటీశానిటరీఇన్స్పెక్టర్‌మెరిగఅశోక్ తెలియజేశారు. ఈ ప్రణాళిక అమలులో భాగంగా మునిసిపల్ రికార్డుల్లో ఉన్న తాగునీటి కనెక్షన్లతోపాటు కొత్త కనెక్షన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని ,ఇంటి పన్ను తక్కువ మదింపు చేసిన ఆస్తులను, అసలు పన్ను వేయని ఆస్తులను భువన్ సర్వే ద్వారాగుర్తించివాటిపై సరైన ఆస్తి పన్ను వసూలు చేస్తామని, ప్రజల్లో తడి చెత్త పొడి చెత్త గురించి అవగాహన కార్యక్రమం ప్రదర్శన ద్వారా వార్డ్ ప్రజలకు వివరించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోత సంపత్ రెడ్డి,25వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సులువ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొని రాష్ట్ర మున్సిపాలిటీల అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసి వాటిని ఆచరణలో పెట్టడం అభినందించదగ్గ విషయమని, నీటి వరదల మరియు పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి సహాయ సహకారాలతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామని అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ బండ్ల అన్నపూర్ణ, ఆర్పీలు తెల్లబోయిన హేమలత, పాలపాటి శారద, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి పిల్లి శివశంకర్,నాయకులు పెందుర్తి సతీష్, బుడిగ సత్యనారాయణ, బుడగ మహేష్, వార్డు ప్రజలు సులువ నాగలక్ష్మి,ములకలపల్లి సీతాలు, బుడిగ ఈశ్వరి, ములకలపల్లి మౌనిక, ములకలపల్లి లక్ష్మి, బుడగ భారతమ్మ, వెన్నబోయిన పుష్పవతి మరియు మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేయాలి,

## ఫెర్టిలైజర్ దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





**జనసముద్రం న్యూస్ జైపూర్ జూలై 4:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు, గురువారం రోజున జైపూర్ మండలంలోని గంగిపల్లి,శివారం,పౌనూర్‌గ్రామాల్లోనిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, అనంతరం జైపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు, పౌనూర్ గ్రామంలో పురుగుల మందుల దుకాణాన్ని తనిఖీ చేసి ప్రభుత్వ ఆమోదిత పురుగుల మందులను విక్రయించాలని విక్రయించిన మందులకు రసీదులను రైతులకు అందజేయాలని అన్నారు, వారి వెంట జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ ,ఎంపీ ఓ శ్రీపతి బాపురావు ఉన్నారు

# బాలా కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

## -అదనపు కలెక్టర్ భాస్కరరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.04)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:**

ముస్కాన్ ఆపరేషన్ లో భాగంగా గురువారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ
బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవనిబడిలోచేర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ ఆచరణలో ఉంటుందని ఒకవేళ ఎవరైనా బాలలు దొరికితే వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు.



# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క





**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ జూలై 04**

ఉట్నూర్: ఉట్నూర్ మండలం ఉమ్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు తిత్రే గోవింద్ సోదరుడు తిత్రే జైసింగ్ ఇటీవల నాగాపూర్ సమీపంలో ద్విచక్ర వాహనంపై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గురువారం ఆసుపత్రికి వెళ్లి జైసింగ్ ను పరామర్శించారు.వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.జైసింగ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 04**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఉట్నూర్ మండలం బిర్సాయిపేట్ గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిపెల్లి రాజేష్ మరియు గ్రామపంచాయతి కార్యదర్శి మాజీ ఉప సర్పంచ్ సిరాజ్ ఖాన్ గ్రామ ఉపాధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్ లు గురువారం ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజా చేశారు.
వారు మాట్లాడుతూ ప్రజా పాలనా లో పేద ప్రజల స్వంతం ఇంటి కల నెరవేర్చిన ఖానాపూర్ ఎమ్మెల్యే కి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు.



# రేపు దొడ్డి కొమురయ్య వర్ధంతి

## భారీగా తరలిరావాలని సంఘం నేతల పిలుపు



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జులై 4)**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని రేపు జరుపుకోవడం జరుగుతుందని తాండూర్ నియోజకవర్గ కురుమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.రేపు ఉదయం 10:30 కు తాండూరు పట్టణం లోని యశోద నగర్ పార్క్ లో వర్ధంతి వేడుకలకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.పార్క్ లోనీ దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి తాండూరు నియోజకవర్గ కురుమ సంఘం నాయకులు, పెద్దలు,యువకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

# పెద్దేముల్ మండల బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమం





**- శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**
**- పెద్దేముల్ తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జులై 4)**

ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి అధికారులశిక్షణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ప్రారంబించారు. 54 మంది బూత్ స్థాయి అధికారులకు,నలుగురు సూపర్‌వైజర్ లకు శిక్షణ కార్యక్రమాన్నినేటినుండిఐదురోజులపాటునిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్ తెలిపారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో వార్డ్ ల విభజన,ఓటర్ల పెంపు, ఫారం6,7,8పైనఅవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పెద్దేముల్ డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, వివిధ గ్రామాల పంచాయితీ సెక్రటరీలు, అంగన్‌వాడీ టీచర్లు, వివిధ గ్రామాల బూత్ స్థాయి అధికారులు,సూపర్‌వైజర్ లు మహేష్, శ్రీనివాస్, హరీష్,తధితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం కొరకు అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి 19 పరికరాలను జూలై 12న అందజేయనున్న:ఎస్ కె గ్రూప్ చైర్మన్ జై కృష్ణ

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జూలై 04

అదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో జిల్లాలోని వివిధ మండలాల మారుమూల గ్రామాలనుండి వచ్చే రోగులకు బాధితులకు రిమ్స్ ఆస్పత్రిలో సరైన పరికరాలు లేకపోవడంతో రిమ్స్ డైరెక్టర్ జెల్ సింగ్ డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యవస్థాపకులు ఎస్.కె గ్రూప్ చైర్మన్ జే కృష్ణకు కలిసి ఆసుపత్రిలో వివిధ పరికరాలు లేకపోవడంతో రోగులు హైదరాబాద్ రిమ్స్ గాంధీకి తరలించడం జరుగుతుందని మీ సంస్థ ద్వారా ఈ పరికరాలు అందించాలని కోరారు. దానికి డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యవస్థాపకులు ఎస్ కె గ్రూప్ చైర్మన్ జై కృష్ణ స్పందించి 19 వైద్య పరికరాలను ఈనెల 12న అందిస్తానని తెలిపారు.
ఆపరికరాలు

1. ఐసీయూలో 40 మంచాలు,
2. మైక్రోస్కోప్ 05 ,.
3. ఎస్టిపి మిషిన్ 01,
4 ఎస్టిపి కిట్ 100,
5.సిపిఎపి కంటిన్యూ పాజిటివ్ ఎయిర్ వేర్ మిషిన్ 02,
6 ప్లాస్టిక్ ట్రిపుల్ బకెట్ రేంజర్ ట్రలిలు 30,



7 ఎయిర్ కండిషన్ 30,
8 ఎలక్ట్రికల్ మైక్రో స్కోప్ 05,9 సెక్షన్ ఆపరేటర్లు 20
10 వరమర్స్ 20
11పిపిఈ కిట్స్ 5000
12. ఎన్ 95 మార్క్ లు 5000
13. రోగులకు కూర్చోవడానికి కుర్చీలు 30
14. విల్ కుర్చీలు 20
15. రోగులకు కుర్చీలు 20
16. మృతదేహాన్ని భద్రపరిచే ఫ్రిజర్ 4 మృతదేహాల సామర్థ్యం
17 వృద్ధాలను కాల్చే ఇన్సినరేటర్ మిషిన్ 8



18 రోగులకు ఇంటికి తరలించడానికి అంబులెన్స్ 1
19 42 సీట్ల ప్రయాణ వాహనము 1

రోగులకు మెరుగైన వైద్యం అందడం కోసం నావంతుగా మానవ ఉధృపథంతో ఈ పరికరాలను అందిస్తున్నానని తెలిపారు. దానితోపాటు ఈ నెల 12న ఈ కార్యక్రమానికి అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతోసన్మానించిఈకార్యక్రమానికిహాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.
వారి వెంట డిజిటల్ మైక్రో ఫైనాన్స్ ఎస్ కె గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# కులం పేరుతో ధూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి సిఐటీయు ప్రజాసంఘాల డిమాండ్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 4)

తాండూరు మండలం చేనిగేష్ పూర్ గ్రామంలో ఎరుకల కులానికి చెందిన మహిళ శారద బస్వరాజ్ కుటుంబంపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.బెల్కటూరు, చెంగేష్పూర్ భాధిత కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయంలో పిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా అధ్యక్షులు మహిపాల్,ఉపాధ్యక్షులుకేశ్రీనివాస్,బుస్స చంద్రయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీల కులం పేరుతోదూషించిదాడులుదౌర్జన్యాలుఅవమానించడం జరుగుతున్న స్థానికంగా అధికారులు,నాయకులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఎస్సీ ఎస్టీలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా కఠినంగా శిక్షించకుండా నిర్లక్ష్యం చేస్తున్న తాండూరు డిఎస్పి పై ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దళిత యువకుడి పెండ్లి ఊరేగింపు భరాత్ ను అడ్డుకొని దాడి చేసిన




సంఘటన మరువకముందే,మరొక సంఘటన ఎరుకల కుటుంబం పై దాడి చేసి దౌర్జన్యం చేసిన అగ్రకుల పెత్తందారుల పైన ఎస్సీ ఎస్టీ కేసు నమోద్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తాండూరు మండలం చెంగేష్పూర్ గ్రామంలో ఎరుకల కుటుంబానికి చెందిన శారద బస్వ రాజ్ వారి తండ్రి కిష్టప్ప లక్ష్మి పనులు చేసుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో గ్రామంలో రోడ్డుపైన రమేష్ గౌడ్ ఇంటి దగ్గర అడ్డుకొని నానా బూతులు తిడుతూ కులం పేరుతో దూషించి బహిరంగంగా అవమానించి దాడి చేసిన అదే గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన రమేష్ గౌడ్,నరేందర్ గౌడ్ నాని గౌడ్ ,నరేష్ గౌడ్,పవన్ గౌడ్ అందరు కలిసి మాకుమ్మడిగా ఎస్టీ ఎరుకల కుటుంబానికి చెందిన శారద బాలరాజు ను గ్రామంలో రోడ్డుపైన అడ్డుకొని దౌర్జన్యం చేసి బహిరంగంగా అవమానించి కులం పేరుతో దూషించి,దాడి చేసిన వారి పై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసిన అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.లేకపోతే తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్కుతెలంగాణరాష్ట్రడీజీపీకి పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మహిపాల్,సిఐటియుజిల్లాఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, నాయకులు రఘుపతి,నరేష్ బాధితులు, బస్వరాజ్, శారదా,నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 20న జరిగే రాష్ట్ర ప్రతినిధి మహాసభలను జయప్రదం చేయండి

## నేతకాని మహర్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ పిలుపు

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జూలై 04

మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల హరిత ఫంక్షన్ హాల్ లో నేతకాని మహర్ కుల సంఘం రాష్ట్రస్థాయి ముఖ్య ప్రతినిధుల సన్నాక సమావేశం ఈరోజు నిర్వహించడం జరిగింది
ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ హాజరైనారు
ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు నీలం సురేందర్ అధ్యక్షత వహించగా సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనెల 20న జరిగే నేతకాని మహర్ ప్రతినిధుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఈ మహాసభలకు రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్మరియుఇతరప్రజాప్రతినిధులుపాల్గొంటార ని అదేవిధంగా నేతకాని మహర్ కుల ఉద్యోగులు ప్రస్తుతంఉన్నప్రజాప్రతినిధులుఅందరుహాజరుకావాలని వారిని సన్మానించడం జరుగుతుందని ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహర్ నేతకాని కుల బాంధవులందరూ తప్పకుండా ఖచ్చితంగా ప్రతి ఒక్కరు కదిలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు ఎందుకంటే ఈ మహాసభలలో అనేక అంశాల పైన మన భవిష్యత్ తరాల పైన



ఎస్సీ వర్గీకరణ క్రిమిలియార్ అనేక అంశాల పైన చర్చించడం జరుగుతుందని అదేవిధంగా ఈ మహాసభలలో విద్యార్థి సంఘం మరియు మహిళా సంఘం యువజన సంఘం పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కాబట్టి అన్ని జిల్లాల్లో జిల్లా కమిటీలు మహిళా విద్యార్థి వివిధ సంఘాల కమిటీలు వేసుకోవాలని కోరారు ఎందుకంటే భవిష్యత్తులో బతుకు పోరాటం పిల్లల భవిష్యత్తు కొరకు నిరంతరం అటు చట్టపకరంగా మరియు ఇటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది రాజకీయ పార్టీలు దళితులని గిరిజనులను బీసీలను అన్ని కులాలని విభజించి విడగొట్టి విచ్చినం చేసి రాజకీయ లబ్ధి పొందడానికి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి మన నెత్తిపై కుసుకుంటున్నారని కాబట్టి ప్రతి ఒక్కరు ఆలోచించి మన జాతి కొరకు సమాజం కొరకు బతుకు పోరాటంచేయాల్సినటువంటి అవసరం ఏర్పడిందని అందులో బేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరు కలిసి రావాలని కోరారు
మరియు అంతకంటే ముందు రాష్ట్ర న్యాయ సలహాదారులు పసుల రాజలింగం మాట్లాడుతూ దళితుల పట్ల వ్యవరిస్తున్న ప్రభుత్వాల ఎత్తుగడలను రాజ్యాంగం మరియు చట్టాల పైన వర్గీకరణ అంశం పైన పూర్తిగా వివరించారు అనేకమంది నాయకులు మాట్లాడుతూ కులాన్ని అడ్డం పెట్టుకొని సమాజం కొరకు పని చేయకుండా వ్యక్తిగత ప్రయోజనాల కొరకు స్వార్ధ ప్రయోజనాల కొరకు కులాన్ని వాడుకుంటూ సమాజానికి ద్రోహం చేస్తున్నారని వివరించారు ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ కుల సంఘం ఆదిలాబాద్ నిర్మల్ ఆసిఫాబాద్ మంచిర్యాల జగిత్యాల కరీంనగర్ పెద్దపల్లి ములుగు వరంగల్ హైదరాబాద్ జిల్లాల నుండి కేవలం ప్రతినిధులు మాత్రమే పాల్గొన్నారు
పాల్గొన్న రాష్ట్ర జిల్లా నాయకులు మహిళా సంఘం నాయకులు దుర్గం శ్యామ్ రావు జునుగురు లక్ష్మణ్ జాడి శ్రీనివాస్ కొండగుర్ల శ్రీనివాస్ బోర్లకుంట రాజారావు జాడి అరుణ పోతుగంటి పుష్పలత గోళ్ళే లక్ష్మి జాడి సతీష్ బోర్లకుంట అబిలాష్ జాడి లింగన్న గంధం శంకర్ ఆర్ల రమేష్ చిప్ప కర్ణాకర్ పద్మ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుకు ఘనంగా సన్మానం

జనసముద్రం న్యూస్,జులై.04

సన్మానించిన బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్.
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య.
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను ఆయన నివాసంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి బోకె ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భాన్ని పురస్కరించుకుని రాజ్ భూపాల్ గౌడ్, అందే బాబయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీకి విశాల భవిష్యత్ ఉంది. రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుంది. పార్టీ పట్ల ఆయన అంకితభావం, కార్యశీలత కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుంది" అని



పేర్కొన్నారు. ఆయనతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు
హరిభూషణ్, బోయ కురుమయ్య, పసుపుల ప్రశాంత్, రఘురాములు గౌడ్, మోటీ శ్రీను,



జమ్ముల నర్సింహా, పద్మ కృష్ణయ్య, గట్టోజు విజయ్ శంకర్రెడ్డి, రవి నాయక్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు కూడారామచందర్ రావును శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# జై బాపు జై భీం జై సంవిధాన్ బహిరంగ సభ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూలై.04) జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ:



రాజ్యాంగ స్ఫూర్తిని మేల్కొలిపే ఉద్దేశంతో,భారత రాజ్యాంగ విలువలను గర్వంగా చాటిచెప్పేలా "జై బాపు %-% జై భీం - జై సంవిధాన్" పేరిట 2025 జూలై 4 (శుక్రవారం) నాడు ఎల్బీ స్టేడియం,హైదరాబాద్ లో నిర్వహించబోయే ఈ సభకు
ఏఐసిసి(AICC) జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తుండగా,ఈ నేపథ్యంలో టీపీసీసీ ఆదేశాల మేరకు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నిర్దేశానుసారం పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు రవి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఈ సభ కేవలం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదు.ఇది భారత రాజ్యాంగ పట్ల గౌరవం తెలిపే ఒక పెద్ద ప్రజా ఉద్యమంలాంటిది.ప్రతి నాయకుడు,ఈ సభను తన బాధ్యతగా భావించి పనిచేయాలి.మన నాయకత్వంలో ప్రజల విశ్వాసాన్ని మరింత బలంగా నిలిపే అవకాశంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు,వార్డు ఇంచార్జులు,మహిళా అధ్యక్షురాలు,మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,సేవాదళ్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ సూచనలు,అభిప్రాయాలు తెలియజేయడంతో పాటు,సభను విజయవంతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

# శుభ కార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 4)

తాండూర్ లోని మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామానికీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భాస్కర్-అనిత ల కుమార్తే ప్రవళిక పుష్పవతి వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
ఈ కార్యక్రమంలో తాండూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాల,సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్,మల్లేశం,వడ్డే శ్రీనివాస్,యశ్వంత్ తధీతరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ లాడ్జిని సీజ్ చేసిన ఏఎస్పి శేషాద్రిని రెడ్డి

జనసముద్రం న్యూస్ జూలై 4 వేములవాడ

వేములవాడ పట్టణంలో జాతర గ్రౌండ్ ఏరియాలో నందీశ్వరకాంప్లెక్స్కుఎదురుగాసాయి చరణ్ అనునాథుడు శ్రీ రాజరాజేశ్వర ప్రైవేట్ లాడ్జిలు నడుపుతూ గత కొద్ది రోజులుగా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని ఎటువంటి సరియైన ధృవపత్రాలు లేకుండా అధిక డబ్బులకు ఆశపడి కిరాయిలకు ఇస్తున్నాడని ఈ క్రమంలో గత కొద్ది రోజుల క్రితం తప్పుడు ధ్రువ పత్రాలు చూపి ఒక మైనర్ అమ్మాయిని అట్టి లాడ్జికి తీసుకురాగా అట్టి గుర్తింపు పత్రాలు సరిగా చూడకుండా వారికి రూమ్ కిరాయికి ఇవ్వగా తదుపరి ఇట్టి విషయంలో రుద్రంగి పోలీస్ స్టేషన్ నందు పోక్సో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినదని పై అధికారుల ఉత్తరుల మేరకు ఈరోజు అట్టి లార్జును సీజ్ చేయడం జరిగింది అని వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి తెలిపారు

# చింతలపూడి నూతన ఎంపీడీఓ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మోజెస్ రత్నకుమార్ ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 4

చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం,ఐటిడిపిచింతలపూడినియోజకవర్గఅధ్యక్షులుబోడఅనీష్కుమార్,నియోజకవర్గనాయకులుడా.మారుమూడి థామస్ ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి జె.మోజెస్ రత్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందే ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందేలా తన శక్తులా మన: పూర్వకంగా కృషి చేస్తానని అన్నారు
ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ చింతలపూడి టౌన్ కార్యదర్శిబోడాసాగర్, దేశవరం గ్రామ టిడిపి నాయకులు కందికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



# గుడివాడ పామర్రు నియోజకవర్గం లైసెన్స్ లేని మంద దుకాణాల్లో మందు కొనవద్దు ఎక్చేంజ్ అధికారులు సూచన




జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.04.

గుడివాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుడివాడ టౌన్ గుడివాడ రూరల్ పామారు గుడ్లవల్లేరు మండలాల్లో లైసెన్స్ పొందిన రిటైర్డ్ మందు దుకాణాలు వద్ద నుండి మాత్రమే మందు కొనుగోలు చేయాలని ప్రభుత్వం లైసెన్స్ పొందిన మందు దుకాణాలు వద్దనే తక్కువ ధరకు మందేస్తామని ఇతరులు ఎవరైనా చెప్తే ఆ మాటలు నమ్మి మోసపోవద్దనకిలీమద్యంవలనప్రాణహాని కలుగుతుందని అటువంటి పనులు ప్రోత్సహిస్తే వారు శిక్షకార్హులు అని గుడివాడ ఎక్సైజ్ సీఐ. పి. వెంకటరమణ గురువారం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు అటువంటివారు గురించి సమాచారం తెలిసినవారు టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి తెలియజేయాలని తెలిపిన వారు వివరాలు గుట్టుగా ఉంచుతామని తెలిపినారు..




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# చింతలపూడి నగర పంచాయతీ భారీ గుంతలతో ప్రమాదకరం గా చింతలపూడి మెయిన్ రోడ్.




**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 4**
వాహనదారులకు పాదచారులకు ఇబ్బందికర పరిస్థితి. గోతులు పూడ్చి ఆరు నెలలు కాకముందే మరలా గోతులు పడటం విమర్శలకు దారి తీస్తోంది.గోతులలో డస్ట్ పోసి పైన తారు వేసి తూతూమంత్రంగా పని ముగించి పైన పటారం లోన లొటారం అన్నట్లుగా ఉంది అని పలువురు విమర్శిస్తున్నారు.ఇప్పటికయినా ఆర్ బి అధికారులు నాణ్యతతోకూడినపనిచేయాలనిప్రజలు కోరుతూ ఉన్నారు.

# జూలై 07 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకుందాం:-ఏమ్ ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్




**కదిరి,జన సముద్రం న్యూస్,జూలై 04:-**
ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జులై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ జెండాలు ఎగరవేయాలని మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షుడునాగేంద్రనాథ్ తెలిపారు.ఈ సందర్భంగా నాగేంద్రనాథ్ మాట్లాడుతూ ఏమ్ఆర్పిఎస్(మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి)1994లో స్థాపించబడింది. తక్కువగా ప్రాతినిధ్యం పొందిన పేదవర్గాల హక్కుల కోసం పోరాటం చేసే సామాజిక ఉద్యమం.ఎస్సీ వర్గీకరణ,విద్య,ఉద్యోగాల్లో సమాన హక్కులు, సామాజికన్యాయం కోసం అనేక ఉద్యమాలు ఏమ్ ఆర్ పి ఎస్ నాయకత్వంలో జరగడం జరిగింది.
ఈసంస్థను స్థాపించి, అణగారిన వర్గాల గళం అయిన నాయకుడు మందకృష్ణ మాదిగ.అదే రోజు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు కావడం గర్వకారణం మందకృష్ణ మాదిగ జూలై 7న జన్మించారు.ఆయన ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుడు,శక్తివంతమైన సామాజిక ఉద్యమకారుడు.అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం ఉద్యమిస్తూ, సమాజాన్ని చైతన్యపరిచారు. 2025 లో ఆయనకు పద్మశ్రీ అవార్డు లభించింది - ఇది సామాజిక సేవకు గల ఆయన కృషికి గౌరవ సూచకం. సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటానికి నిదర్శనం మాదిగ ఉద్యమం.
అణగారిన వర్గాల ఆశల ప్రతీకగా,మార్గదర్శిగా నిలిచిన మందకృష్ణ మాదిగ కి హృదయపూర్వక వందనాలు.
ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# టి.నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామం లో చింతలపూడి ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా భూక్యా వేంకటేశ్వర రావు కు సంబంధించిన (100) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం

**జనసముద్రం న్యూస్,జులై4 చింతలపూడి ప్రతినిధి :**
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి.బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు . కె.వి. ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని టి.నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామం లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా భూక్యా వేంకటేశ్వర రావు కు సంబంధించిన (100) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, ఆ వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది!



ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. జె.జగ్గారావు లు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు!

# రాజుపాలెం సుపరిపాలనము తొలి అడుగు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 4**
**ద్వారకాతిరుమల మండలం ప్రతినిధి**
సుపరిపాలనలో తొలి అడుగు గడపగడపకు ప్రజలందరికీ మంచి పాలన అందే దిశగా ముందడుగు గురువారం నాడు గోపాలపురం నియోజవర్గం రాజుపాలెం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు గడపగడపకు కార్యక్రమంలో మద్దిపాటి వెంకటరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు గత ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా మాట్లాడడం వారి అభిప్రాయం తెలుసుకోవడం భవిష్యత్తులో ప్రజా సంక్షేమ పాలన ఎలా ఉంటుందో వివరించారు ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు అన్ని హామీలతో పాటు అందరికీ సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా రాష్ట్రం అభివృద్ధి చెందేలా పాలన ఉంటుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని ఇదే ప్రజల పాలన నిదర్శనం అని తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ,పోలిన శ్రీను, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ బద్రి, గ్రామ ప్రధాన కార్యదర్శి దేవరపల్లి హేమంత్, చౌదరి, జడ్పిటిసి శామ్యూల్,ఎన్ డి ఏ కూటమి నాయకులు భారీగా హాజరైన నాయకులు కార్యకర్తలు

# దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్




**జనసముద్రం న్యూస్ జూలై 04: డిండి :**
నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండలం రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.
గురువారం రుద్రాయిగూడెం గ్రామంలో భగవంత్ రావు అంతిమయాత్రలో పాల్గొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంత్ రావు మరణం గ్రామప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు.భగవంత్ రావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.భగవంత్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్లు మాధవరం శ్రీనివాస్ రావు,పల్లా ప్రవీణ్ రెడ్డి,బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు,టీవీఎన్ రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి,మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,చింతపల్లి సుభాష్, రేటినేని ముత్యపు రావు, మాధవరం జనార్దన్ రావు, ఉప్పుగంటి ప్రశాంత్ రావు,గొడుగు వెంకటయ్య,బొడ్డుపల్లి కృష్ణ,ఎర్ర యాదగిరి,నాగవరంవెంకటేశ్వర్రావు,తండువెంకటయ్య, పాత్లవత్ దశ్రు నాయక్,నాగవరం రాజ్, తండు చంద్రయ్య గౌడ్, శ్రీనివాస్ చారి,గుర్రం సురేష్,చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామం సీఎం రేవంత్ రెడ్డి

## -కేసీ తండాలో మలబార్ గోల్డ్ కంపెనీ ప్రారంభించిన ముఖ్యమంత్రి

**జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి(జూలై4):**
తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు సరైన ప్రాంతంగా నిలుస్తూ రానున్న రోజుల్లో ప్రపంచ దేశాలకు ఐటి, ఫార్మా రంగాలతో పాటు, నగల వ్యాపారంలోను అగ్రగామిగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కేసి తండాలో నూతనంగా నిర్మించిన మలబార్ గోల్డ్ కంపెనీని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3.7 ఎకరాల్లో నిర్మించిన ఈ యూనిట్లో ప్రత్యక్షంగా 2750 మందికి ఉద్యోగ కల్పనతో ఉపాధి కల్పిస్తున్నారు.
రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో రాణించడానికి అనేక రంగాల్లో ప్రోత్సాహం కల్పిస్తూ పెట్టుబడిదారులకు రక్షణ కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. తెలంగాణను వ్యాపార కేంద్రంగా నిలపడానికి అనునిత్యం సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళుతూరానున్నరోజులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రైజింగ్ 2047 తో ఈ డిసెంబర్ నాటికి అభివృద్ధి ప్రణాళికలనుసిద్ధంచేస్తున్నామనిదానికిఅనుగుణంగా ప్రతిశాఖనుసమన్వయం చేసుకొని నిర్ణయించుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరు కట్టుబడి పని చేయాలని అన్నారు.




ప్రముఖ మలబార్ గోల్డ్ కంపెనీ తమ ఉత్పత్తులను మహేశ్వరం నియోజవర్గంలో ప్రారంభించడం వీటి ద్వారా ప్రపంచ దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచిగా మారాలని ఆకాంక్షించారు.
మహేశ్వరం నియోజకవర్గంలో ఫోర్త్ సిటీని నిర్మించడంలోపనులపురోగతిపైప్రత్యేకఅధికారులను నియమించడం వారి ద్వారా పనుల వేగవంతానికి అనునిత్యం పర్యవేక్షణ నడుస్తుందని, స్కిల్ యూనివర్సిటీ తో యువతకు మెరుగైన శిక్షణతో తక్కువ కాలంలో ఎక్కువ ఉద్యోగాలు కల్పించడానికి ప్రత్యేకంగా అనేక శాఖలతో స్కిల్ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే విద్యార్థులకు శిక్షణ తరగతులు కూడా ప్రారంభమయ్యావని నిర్మాణ పనులుపూర్తిచేసిస్కిల్యూనివర్సిటీలోనిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేలర్, దెప భాస్కర్ రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, మలబార్ గ్రూపు చైర్మన్ ఎం పీ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్దుల్ సలాం కె.పి, ఈడి నిషాద్, ఆషార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ నారసంచులు ఉపయోగించాలి:-మాజీ కౌన్సిలర్ బద్దం లాస్య జగన్మోహన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూలై.04)**
**జనసముద్రం న్యూస్ పోచారం:**
జూలై 3న అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా పోచారం మున్సిపాలిటీ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ బద్దం లాస్య ప్రజలకు ఒక మంచి సందేశాన్ని అందిస్తూ ప్లాస్టిక్ వాడకూడదు గోనెసంచులు బట్ట సంచులు వాడాలి.పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.ప్లాస్టిక్ ప్రభావం మన జీవితాలపై ఎంత భయంకరంగా ఉందో మనమందరం అర్థం చేసుకోవాలి.మనం ప్రతిరోజూ ఉపయోగించే అన్ని వస్తువులు ప్లాస్టిక్తోనే తయారవుతాయి.
ప్లాస్టిక్ కణాలు మానవ ఆరోగ్యానికి గొప్ప ముప్పు కలిగిస్తాయి.మైక్రోప్లాస్టిక్లు ఎక్కువగా కంటికి కనిపించవు,కానీ అవి జీర్ణవ్యవస్థ ద్వారా శరీరంలోకి ప్రవేశించి,మన ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి.నీటి యుద్ధం ప్లాస్టిక్,మనం బయటి నుండి తీసుకువచ్చే ప్రతి పదార్థం ప్లాస్టిక్ కవర్లతో నిండి ఉంటుంది.ఇది ఆరోగ్యానికి గొప్ప ముప్పు కలిగిస్తుంది.




ఈ వేడి కారణంగా,అనేక రకాల ప్లాస్టిక్ కణాలు విచ్ఛిన్నమైమనశరీరానికిహానికలిగించడానికిదోహదంచేస్తాయి.ఎటువంటి చెడు అలవాటు లేని అభ్యయ్ ప్రతిరోజూ ఉదయం ప్లాస్టిక్ కప్పులో టీ తాగడం వల్ల క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోయాడు. చిన్న తప్పు,పెద్ద శిక్ష.క్యాన్సర్,క్యాన్సర్ దీనికి ముఖ్యమైన పదం,మొదటిది "ప్లాస్టిక్" వాడకం. కాబట్టి మనం దీనిని ఆపాలనుకుంటే,ప్లాస్టిక్ సంచులకు నో మరియు జ్యూట్ సంచులకు అవును



అని చెప్పండి.
ప్లాస్టిక్ను నివారించి ప్లాస్టిక్ సంచులు బయట పారవేసినప్పుడు వాటిని పశువులు తిని అవి అరగక చాలా పశువులు కూడా చనిపోవడం జరిగింది. పర్యావరణాన్ని కాపాడుకుందాం.ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి అందరం కలిసి పనిచేద్దాం.ప్లాస్టిక్ వద్దు జ్యూట్ బ్యాగులు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని ప్లాస్టిక్ రహిత దేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు.

**(జనసముద్రం న్యూస్ జూలై 4)**
జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలలో మరణించిన వారికి జగిత్యాల పురపాలక సంఘం ద్వారా ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని ఎమ్మెల్యే కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలలో మరణించిన వారికి మున్సిపల్ ద్వారా ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించాలి అని కోరారు . జగిత్యాల పట్టణంలో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే స్థానిక స్మశాన వాటికలలో దహన సంస్కారాల నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకుంటుంది. స్మశానాలను నిర్వహించే వ్యక్తులు కట్టెలు, ఇతర సామాగ్రి కోసం సుమారు 10వేలనుండి15వేలవరకు డిమాండ్ చేస్తుండడంతో



నిరుపేద లు ఆ ఆర్థిక భారాన్ని మోయలేక మానసిక వేదనకు గురవుతూ ఎన్నోఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్మశానాల నిర్వహణ మున్సిపల్ వారికి అప్పగించి నిరుపేదలకు ఉచితంగా దహన సంస్కారాలు చేసే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాము.
కరీంనగర్ కార్పొరేషన్ లో ఒక్క రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించే పథకం అమలులో ఉన్నందునఅలాంటి పథకాన్ని జగిత్యాల లో అమలు చేసి నిరుపేదలకు అండగా ఉండాలని కోరారు . సానుకూలంస్పందించినఎమ్మెల్యేమున్సిపల్కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి అమలుకు కృషి చేస్తానని అన్నారు.
కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్, వేముల దేవరజం, బాషెట్టి ప్రభాకర్, ఎడమల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,ఆర్ఎస్ఎస్ వీరన్న, కొత్తాకొండ బలన్న తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**వీరబల్లి జనసముద్రం న్యూస్ జూలై 4**
మండలంలోనివంగిమళ్లపంచాయతీపర్వతయ్యగారి పల్లికి చెందిన పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి (70) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.
మంగళవారం ఉదయం సుబ్బారెడ్డి ఊరిబయట రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న తన సొంత మామిడి తోటలోకి వెళ్లాడు. ఎంతసేపటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులు, బంధువులు తోట వద్దకు వెళ్లి చూడగా మోటార్ స్టార్టర్ వద్ద రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నాడు. వారు మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారు. బుధవారం విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ నరసింహారెడ్డి, రూరల్ సీఐ



వరప్రసాద్లు తమ సిబ్బందితో వెళ్లి సుబ్బారెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. పలు అనుమానాలు వ్యక్తం కావడంతో సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులను విచారించారు. విద్యుత్ తీగలు తగులుకొని మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తల, కాళ్లకు గాయాలు ఉండటంతో స్థానికులు కొందరు సుబ్బారెడ్డి మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో రూరల్ సీఐ వరపసాద్ సిబ్బందితో మామిడి తోటలోకి వెళిపరిశీలించారు. సుబ్బారెడ్డి దుస్తులు, పాదరక్షలకు ఉన్న రక్తపు మరకలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# సీఎం చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నారు: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.04.**

నందివాడ మండలంలో 'సూపరి పాలనలో తొలి అడుగు'. ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రాము

శంకరం పాడు గ్రామంలో ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికిన... ప్రజలు

ఆర్థిక సమస్యలు తలెత్తిన... సీఎం చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

నందివాడ మండలం శంకరపాడు గ్రామంలో గురువారం మధ్యాహ్నం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము నిర్వహించారు.

ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రాము....ప్రతి ఒక్కరితో మమేకమవుతూ,ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే రాము, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? అని అడిగి తెలుసుకున్నారు.

ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన తల్లికి



వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి అంశాలను, రాబోవు రోజుల్లో చెయ్యబోయే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనుఎమ్మెల్యేరాముప్రజలకువివరించారు.

ముందుగా గ్రామంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.మరియమాత స్వరూపానికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం చేసిన మంచి పనులను వివరించే కరపత్రాలను ఎమ్మెల్యే రాము ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా. ప్రజలు తెలిపిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... హామీలను అమలు చేస్తూ సాగుతున్న సీఎం చంద్రబాబు సుపరిపాలనలో..... పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా పలు సంక్షేమ పథకాలను అమలు చేసే ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు దక్కిందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

టిడిపి నాయకులు ఉప్పల వెంకటేశ్వరరావు, ఆరెకపూడి రామశాస్త్రులు, కుర్మా శీను...అందుగుల ఏసుపాదం శంకరం పాడు గ్రామ టిడిపి నాయకులు బట్టు రవి కిషోర్, పందుల రాజారావు, ప్రదీప్ కుమార్,కంభంరమేష్,ఆర్దావీదు,బట్టుఆనందబాబు , బట్టు వెంకయ్య, పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే రాముతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాల నందు విద్యార్థులకు యూనిఫామ్ లను పంపిణీ

**మధిర,ఖమ్మంజిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జులై 4:**

మధిర పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్, టై, బెల్టులను మార్కెట్ కమిటీ చైర్మన్ బండారునరసింహారావువిద్యార్థులకుపంపిణీచేశారు.

ఈ సందర్భంగా మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కె షమీం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణలో విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లు ఖర్చుపెట్టి అన్ని వసతులతో ఈ ప్రాంతంలో ఉన్న పేదవిద్యార్థులందరూచదువుకునే విధంగా గురుకుల పాఠశాలను నిర్మాణం చేయటం జరుగుతుంది అన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మెదటిసంవత్సరం- 58 స్కూళ్లు, రూ.11,600 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, గురుకుల విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40%, కాస్మొటిక్ ఛార్జీలు



200% రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగింది, పేద విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో విద్య, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ హబ్‌లుగా అభివృద్ధి చేయటం, గ్రామీణ యువతకు గ్రీన్ స్కిల్స్ శిక్షణ, ఇవన్నీ తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి ఆలోచనల్లో భాగం అన్నారు. విద్యార్థుల భవిష్యత్తే - రాష్ట్ర భవిష్యత్తు అని మెరుగైన విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని,మననియోజకవర్గంలో ఎరుపాలెం మండలంలో ఇంకో గురుకుల పాఠశాలకు ఏర్పాటు కు ప్రణాళిక సిద్ధం చేశారు. మధిర పట్టణంలోని జూనియర్ కాలేజ్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నారని అన్నారు, మల్లు భట్టి విక్రమార్క మధిరకు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, గురుకుల పాఠశాలలు మధిర నియోజకవర్గం లో ఏర్పాటు చేశారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గురుకుల పాఠశాల విద్యార్థులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్యం చేయించటంకోసంప్రణాళికరూపొందిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, భాణావత్ వెంకటరమణ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకర్నాటిరామారావు,నిడమనూరువంశీకృష్ణ , పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, ఐఎన్టియుసిఅధ్యక్షుడుషేక్ బాజీ, మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్, పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దురాజేంద్ర,మైలవరపుచక్రి, తిరువేదుల రమేష్, అధ్యాపక సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం...విశిష్టత..



జ్యోతిష్య శాస్త్ర దృష్ట్యా 12 తెలుగు మాసములలో ఆషాడ మాసమున కు ఒక ప్రత్యేకత ఉంది. కొత్తగా పెళ్లయిన స్త్రీలు నెల రోజులపాటు తన అత్తింటి నుండి పుట్టింటికి వెళ్లడంతో ఈ మాసానికి విశేష ప్రాచుర్యం ఉంది.

ఆషాడ మాసాన్ని శూన్య మాసం అంటారు. అందువల్ల వివాహాది శుభకార్యాలు చేయరు. కానీ ఈ మాసంలో అనేక పర్వదినాలు ఉన్నాయి. ఆషాడశుద్ధ పాడ్యమి మొదలుకొని వారాహి నవరాత్రి ఉత్సవాలు ఆరంభమవుతాయి. ఆషాడశుద్ధ ఏకాదశి తో తెలుగు వారందరికీ పండుగలు ఆరంభమవుతాయి. దీన్నే తొలి ఏకాదశి పండుగ అని పిలుస్తాం. ఏకాదశి విష్ణు ఆరాధనకు అత్యంత ముఖ్యమైన తిథి. ప్రతి వారానికి ప్రతి 15 రోజులకు ఒక మారైన ఏదో ఒక పండుగ, వ్రతం, పూజ ప్రారంభం అయ్యేది. ఈ మాసములోనే సూర్యుడు కర్కాటక రాశి లోకి ప్రవేశిస్తాడు.ఈ ప్రవేశం జరిగిన రోజు నుండి దక్షిణాయన పర్వకాలము ఆరంభమవుతుంది. అప్పటినుండి ఆరుమాసముల వరకు దక్షిణాయనం కొనసాగుతుంది. ఈ సంవత్సరం ఆషాడ బహుళ సప్తమి 17 వ తేదీ గురువారం రోజున దక్షిణాయన పర్వదినం ఉంది. పర్వదినాన్ని పురస్కరించుకొని దానధర్మములు ఆచరించడం, పితృదేవతలకు తర్పణాలు వదలడం వల్ల పితృదేవతలు తృప్తి చెందుతారన్నది ప్రజల నమ్మకం. ఈ రోజున పితృదేవతల ఆరాధన ఇందువల్ల సంప్రదాయ పరంపరలో భాగంగా వచ్చింది. ఆషాడ మాసంలో అందరూ గోరింటాకు తప్పక పెట్టుకోవాలని ప్రాచీన సంప్రదాయం. ముఖ్యంగా మహిళలు గోరింటాకు తప్పక ఈ మాసంలో పెట్టుకుంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఒక్కచోట చేరి మైదాకు ఆకును సేకరించి ముద్దగా దానిని నూరి చేతులకు ధరించడం జరుగుతుంది. మార్కెట్లో లభించే వాటిలో కలిసే కెమికల్ వల్ల అనర్థాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రకృతి సిద్ధమైన ఈ గోరింటాకును ధరించడం అందంగాను, ఆరోగ్యంగానూ ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పైగా గోరింటాకు ధరించడం వెనక శాస్త్రీయత దృక్పథం ఉందని ఆయుర్వేద శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. వర్షాకాలం ఆరంభంలో క్రిమి కీటకాదుల వల్ల వచ్చే రోగాల నుండి గోరింటాకు తగిన రక్షణ కల్పిస్తుందని ఆయుర్వేద వచనం. ఆషాడ పౌర్ణమి గురు పౌర్ణమి. వ్యక్తికి జ్ఞానజ్యోతిని చూపినవాడు గురువైతే లోకానికి జ్ఞాన రాసిని అందించిన మహానుభావుడు వేదవ్యాసుడు. అందుకనే ఈ పౌర్ణమి వ్యాస పౌర్ణిమ గా జరుపుకుంటారు. తెలంగాణలో గ్రామ దేవతలకు ప్రతి ఇంటి నుండి వైభవంగా నివేదన బోనం తీసుకెళ్లి అర్పించి బోనాలు మొదలయ్యేది ఈ మాసములోనే. పల్లెటూర్లలో పోచమ్మ బోనాలు ఈ మాసములో ప్రతి ఆదివారం చేస్తూనే ఉంటారు. సమస్త జగత్తులకు పరిపాలకుడైన పూరీ జగన్నాథుడిని రథయాత్ర జరిగేది కూడా ఈ మాసములోనే. అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ జగజ్జనని సకల జీవులకు ఆహారం అందించిన శాకంబరి దేవిగా దేశమంతటా దర్శనమిచ్చేది ఆషాడ మాసములోనే. ఈ మాసంలో శాకంబరీ దేవి



నవరాత్రులు కూడా చేస్తారు. వరంగల్లు పట్టణములోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన భద్రకాళి ఆలయంలో ఆషాడ శుద్ధ పాడ్యమి మొదలు శాకంబరీ ఉత్సవాలు జరుగుతాయి. వైఖానస సంహిత ప్రకారం ఈ మాసంలో సప్తమాతృకలు, మహిషాసుర మర్దిని, దుర్గాదేవిని, భైరవ, వరాహ, నరసింహులు యొక్క ఆరాధన తప్పక చెయ్యాలి. కొత్తగా పెళ్లయిన వధువును పుట్టింటికి తీసుకుని వెళ్ళేది ఈ మాసములోనే. ఆషాడ మాసములో కొత్తగా పెళ్లయిన దంపతులు దూరంగా ఉంచుతారు. అమ్మాయిని పుట్టింటికి తీసుకొని వెళతారు. ఆషాడ మాసంలో స్త్రీ నెల తప్పితే 9 నెలల తర్వాత అంటే మే మాసములో ప్రసవం జరుగుతుంది. మార్చి నుండి మే మాసము మధ్యకాలం లో ప్రసవం జరుగుతుంది. సాధారణంగానే మనదేశంలో ఈ సమయంలో ఉష్ణోగ్రత అధికంగా ఉండం, అప్పుడే పుట్టిన శిశువుకు వేడి వాతావరణం ఇబ్బంది కలిగిస్తుంది. శిశువు ఆరోగ్యం పై ఇది తీవ్ర ప్రభావము చూపే ప్రమాదం ఉన్నది. తల్లి ఆరోగ్యం కూడా దెబ్బతినే అవకాశాలుంటాయి. ఇది తల్లి బిడ్డల ఆరోగ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. అందుకే ఆషాడ మాసంలో కొత్త దంపతులను దూరంగా ఉంచుతారు. మాతా శిశువు సంక్షేమమే దేశ సంక్షేమానికి తొలి మెట్టు అన్నది మన పూర్వీకులు ఆలోచన. అందువల్లనే ఇది సంప్రదాయంగా ఆషాడ మాసములో తొలకరి మొదలై వర్షాలు పడుతాయి. ఇంట్లో అందరూ వ్యవసాయ పనుల మీద పొలానికి వెళ్ళిన కొత్తగా పెళ్లయిన జంట కలిసి గడపడానికి ఇష్టపడతారు. వ్యవసాయ కుటుంబంలో అందరూ కలిసి పని చేయకపోతే ఇబ్బందులు పడవలసి వస్తుంది. అందుకే కొత్తకోడలిని పుట్టింటికి పంపిస్తారు. కొత్త అల్లుడు అత్తగారింటి గడప తొక్క కూడదన్న సంప్రదాయం కూడా ఇందులో భాగమే. ఇలాంటి శాస్త్రీయ కారణాల వల్ల ఈ మాసానికి శూన్య మాసమని మన పెద్దలు నిర్ణయించి, అటు సంప్రదాయానికి ఇటు శాస్త్రీయతకు వారధిగా నిలిపారు.

-డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ

**జ్యోతిష పండితులు, సీనియర్ పాత్రికేయులు**

# గ్రామపంచాయతీ వద్ద బుడగ జంగాల నిరసన





**జనసముద్రం న్యూస్ జూలై 04: డిండి :**

నల్లగొండ జిల్లా డిండి గుండ్లపల్లి మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాల కాలనీ వాసులు గురువారం గ్రామపంచాయతీ వద్ద నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు.తమకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని, కాలనీలో సరైన డ్రైనేజీ,త్రాగునీటి సౌకర్యం,సిసి రోడ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు తదితర ప్రభుత్వ పథకాలు తమకు కేటాయించాలని గ్రామ పంచాయతీలో వినతి పత్రం అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**జనసముద్రం న్యూస్ జూలై 4**
**నల్గొండ జిల్లా.దేవరకొండ**

రేపు ఎల్బీ స్టేడియంలో జరిగే రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనానికిముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని హైద్రాబాద్ లోని బంజార హిల్స్ తాజ్ కృష్ణలో రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

అనంతరం దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ జన్మదినం సందర్భంగా జాతీయ అధ్యక్షులుమల్లికార్జున ఖర్గే వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి,నిత్యంప్రజాసేవలోనిమగ్నమవుతూరాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# రాయచోటి పట్టణంలో ప్రతి ఇంటిని సోదాలు నిర్వహించిన పోలీసులు..

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్,.. . జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**





**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 4**

2025 జూన్ 30న తమిళనాడు పోలీసులు పలు బాంబు పేలుళ్ల కేసుల్లో నిందితులపై జారీ చేసిన అరెస్ట్ వారెంట్లను అమలు చేశారు.

ఈ నిందితులు 1999 నుండి పరారీలో ఉండగా, వారు గత 20 సం. గా రాయచోటి పట్టణంలో తప్పుడు పేర్లతో అబూ బకర్ సిద్ధిక్ - అమానుల్లా పేరుతో, మహమ్మద్ అలీ - మంసూర్ పేరుతోనివసిస్తున్నారు.

విశ్వసనీయ సమాచారం అందిన తర్వాత, అన్నమయ్య జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు, అన్నమయ్య జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి, రాయచోటిలోని కొత్తపల్లి మరియు మహబూబ్ బాషా వీధిలో ఉన్న నిందితుల ఇళ్లను చట్టపరమైన విధానాల ప్రకారం శోధించారు.

ఈ గృహశోధనలో భారీ మొత్తంలో విస్ఫోటక పదార్థాలు లభించాయి, వీటిని ఉపయోగించి పేలుడు పరికరాలు (IEDs) తయారు చేయవచ్చును.

ఈ పదార్థాలు భారతదేశ పౌరుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదాన్ని కలిగించే స్థాయిలో ఉన్నాయి. ఈ శోధనతో దేశ స్థాయిలో ప్రమాదం నివారించబడింది. అబూ బకర్ సిద్ధిక్ ఏ అమానుల్లా మరియు మహమ్మద్ అలీ ఏ మంసూర్అనేఉగ్రవాదుల కార్యకలాపాలకు సంబంధించి ఈ సామగ్రిని పోలీస్ బృందం స్వాధీనం చేసుకుంది. వీరు "అల్ ఉమ్మా" అనే తీవ్రవాద సంస్థతో అనుబంధం కలిగినవారిగా గుర్తించబడ్డారు.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

ఫ్యూయల్ ఆయిల్‌తో కలిపిన అమ్మోనియం నైట్రేట్ - ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్,స్లర్రీ ఎక్స్‌ప్లోసివ్ తో నిండి ఉండే బాంబు ,పొటాషియం నైట్రేట్,పొటాషియం క్లోరేట్

పొటాషియంపెర్మాంగనేట్,గన్ పౌడర్,డ్యాగర్ (పిచి కత్తి)

కొడవళ్లు,పించిన ఆయుధాలు,టైమర్‌ల కోసం గడియార యంత్రాలు,పుల్‌స్విచ్‌లు,ప్రెషర్ స్విచ్‌లు,స్పీడ్ కంట్రోలర్లు

గ్యాస్ ట్యూబ్ అరెస్టర్లు,పేలుళ్ల సమయంలో గాయాలకు ఉపయోగించే బాల్ బెరింగ్స్, నట్-బోల్టు,మానిటరింగ్ కోసం బైనాక్యూలర్స్,వాకీ-టాకీలు,రేడియో పరికరాలు అనేక మొబైల్ ఫోన్లు,అనేక చెక్ పుస్తకాలు, ఆర్థిక లావాదేవీల సమాచారం,డిజిటల్ స్టోరేజ్ పరికరాలు ముస్లిం సాహిత్యం,భారతదేశంలోని నగరాల మ్యాపులు టైమింగ్ సర్క్యూట్ల మాన్యువల్స్,కోడింగ్ బుక్స్

ఆస్తి మరియు ప్రయాణ పత్రాలు,హ్యాకింగ్ సాఫ్ట్‌వేర్‌లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు,

ఈ ఇంటి శోధన సందర్భంగా, నిందితుల భార్యలు అయిన సైరా భాను (అబూ బకర్ సిద్ధిక్ భార్య) మరియు షేక్ షమీం (మహమ్మద్ అలీ భార్యలు) పోలీసులపై ప్రతిఘటన చేయడమే కాకుండా మహిళా పోలీసులపై దాడికి యత్నించారు.

పోలీసుల నిరంతర శ్రమతో ఇంటిని శోధించి పై విస్ఫోటక సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఘటనపై రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేయబడ్డాయి:

సైరాభానుమరియుషమీంలనుశోధనకుఅడ్డుపడినందుకు మరియుమహిళాపోలీసులపైదాడికి ప్రయత్నించినందుకు అరెస్ట్‌చేసి కడప సెంట్రల్ జైలుకు రిమాండ్ కి పంపారు. వీరికి నిందితుల ఉగ్రచర్యలపై ఎంత సంబంధముందో అనే దానిపై దర్యాప్తు కొనసాగుతుంది.

నిందితులపై గతంలో నమోదైన కేసులు:

మదురై తిరుమంగళం PS Cr.No.237/2011 - విస్తృతంగా ఉగ్రవాద, పేలుడు చట్టాలు

వేలూరు Cr.No.1/2013 - సామూహిక దాడులు, ఉగ్రవాద చట్టాల ప్రకారం కేసులు

మహమ్మద్ అలీ ఏ మంసూర్ (A-19):

చెన్నై ఎగ్మోర్ PS Cr.No.1018/1999 - బాంబు అమరిక, పాంప్లెట్‌లతో కలిసి పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద బాంబు ఉంచడం

ఈ కేసులు జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించే ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించినవిగా నమోదయ్యాయి. ఎగ్మోర్ ఘటన రోజు అనేక ఇతర బాంబులు కూడా వివిధ ప్రాంతాలలో చెన్నై, కొచ్చి కోయంబత్తూరు పగులగొట్టబడ్డాయి.

1999లో కోచిన్-కుర్లా ఎక్స్‌ప్రెస్‌లో ఈ నిందితులు పేలుడు పదార్థాలను అక్రమంగా తరలించబోతుండగా, ఆ ట్రైన్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. అవి కాసర్‌గోడ్ వద్ద స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఇద్దరు నిందితులు గత 20 సంవత్సరాలుగా రాయచోటి పట్టణంలో తప్పుడు గుర్తింపులతో నివసిస్తూ, స్థానికంగా వివాహాలు చేసుకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు.

అన్నమయ్య జిల్లా పోలీసుల చొరవతో ఒక పెద్ద ఉగ్ర కుట్రను భగ్నం చేయడంలో విజయం సాధించారు రాజంపేట, మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులు.

ఎస్బిసీఐ,సీఐరాయచోటిఅర్బన్,సీఐ రాయచోటి రూరల్ సీఐ సైబర్ సెల్,ఆర్ఐ సైబర్ సెల్,స్పెషల్ బ్రాంచ్ & సీసీఎస్ సిబ్బంది పాల్గొని ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram